epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 341 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 24 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

విషం చిమ్ముతున్నారు


రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు

స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి

పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సీఎం చంద్రబాబు

**కాకినాడ :** వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ, తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం

మిగతా 5 లో



## టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల ఏర్పాటు

సీఎం చంద్రబాబు కీలక సమావేశం

ప్రతి కమిటీలో 34కి అవకాశం

అభిప్రాయాల సేకరణకు త్రిసభ్య కమిటీ

.. వివరాలు 5లో

ఓట్ చోర్‌పై నిరసనలకు

లోగోను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి

# సన్నాహాలు





పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ■ బీసీ బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం

కేసీఆర్ సవరణతో తీరని అన్యాయం ■ గాంధీభవన్ సమావేశంలో సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగస్ట్ 23:** ఓట్ల చోరీ వ్యవహారంపై ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఓట్ల చోరీకి సంబంధించిన ప్రచార లోగోను సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, పీఏసీ సభ్యులతో కలిసి లోగోను విడుదల చేశారు. ఓట్ల చోరీపై రేవంత్‌రెడ్డి ఇటీవల భాజపాపై విమర్శలు ఎక్కుపెట్టిన విషయం తెలిసిందే. ఓట్ల చోరీని అడ్డుకుందామని.. రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతిద్దామని పిలుపునిచ్చారు. రాహుల్ చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించారు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు ఇవ్వాలని నిర్ణయించారు.

మిగతా 2 లో



## సల్వాజుడుంపై తీర్పు సుప్రీం కోర్టుది

దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది

ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

.. వివరాలు 4లో



## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి

తప్పకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా

అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

.. వివరాలు 4లో



# 'యూరియా'పై ఆందోళన వద్దు

రాష్ట్రానికి సరఫరా పెంచేందుకు అన్ని రకాల చర్యలు

ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి పునరుద్ధరణపై మార్గనిర్దేశం

సచివాలయంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు సమీక్ష


రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుం దని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సీఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

2

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ

ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బీఆర్ఎస్



**హైదరాబాద్, ఆగస్ట్ 23:** సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బీఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మిగతా 2 లో

## టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే

సీఎం రేవంత్‌ను మాత్రం కలిశా ■ నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

02

## 5 లక్షలతో ఇంటి నిర్మాణం అసాధ్యం

మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ



3



# తగ్గిన ఆక్రమణలు

హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు

నాలాలను రక్షించంతో పాటు ఆక్రమణలు తొలగిస్తున్నాం

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

**హైదరాబాద్, ఆగస్ట్ 23:** హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసిం ది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్‌లో మాట్లాడుతూ సంస్థ పని తీరు, భవిష్య త్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2 లో

అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

అధికారులకు సీఎం ఆదేశం



2



# అధికార లాంఛనాలతో సురవరం అంత్యక్రియలు

## అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, ఆగస్ట్ 23:** సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరపాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంటనే ఈ ఆదేశాలను అమలు చేయాలని దానికి సంబంధించిన ఏర్పాట్లు- చేయాలని సిఎస్‌ను సిఎం రేవంత్ ఆదేశించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం సుధాకర్ రెడ్డి గచ్చిబౌలి కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. నేడు మధ్యాహ్నం సురవరం భౌతికకాయానికి అధికారం లాంఛనాలతో గౌరవ సూచకంగా అధికారులు నివాళ్లు అర్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయయుడు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిసింది.

### నేడు మఖ్దూం భవన్‌కు సురవరం భౌతిక కాయం

సురవరం సుధాకర్‌రెడ్డి భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం 9 గంటలకు గచ్చిబౌలిలోని కేర్ హాస్పిటల్ నుంచి మఖ్దూం భవన్‌కు తరలించనున్నట్లు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మఖ్దూం భవన్‌లో భౌతికకాయాన్ని ఉంచనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి గాంధీ మెడికల్ కాలేజీ వరకు అంతిమ యాత్ర నిర్వహించనున్నట్లు చెప్పారు. వైద్యవిద్యార్థుల పరిశోధన కోసం సాయంత్రం 5 గంటలకు సురవరం పార్థివ దేహాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇదిలావుంటే భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ మాజీ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బండారు దత్తాత్రయ తీవ్ర సంతాపాన్ని తెలియజేసారు. సురవరం భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

## వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు

## ఓ మైనర్ బాలిక ఉండడంతో పోక్సో చట్టం కింద అరెస్ట్

**సూర్యాపేట, ఆగస్ట్ 23:** సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు- ఇటీ-వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు- నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు- మైనర్ బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు- విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు- గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు- ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

# ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

## అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, ఆగస్ట్ 23:** బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్‌ఎస్‌ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్‌ఎస్‌ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శతృవులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఓట్ చోర్‌పై నిరసనలకు కాంగ్రెస్ సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి




శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన లోగోను ఆవిష్కరించారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజులలో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం

## పీసీసీ కోర్ కమిటీలో నేతల అభిప్రాయం • స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన భేటీ



**హైదరాబాద్, ఆగస్ట్ 23:** స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ- సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు- సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు- సమాచారం.

# 'యూరియా'పై ఆందోళన వద్దు

**హైదరాబాద్, ఆగస్టు 23 :** రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్‌ఎఫ్సీఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్‌ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు. మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు. ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడొద్దన్నారు. రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్‌ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు. ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్‌ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

మొదటి పేజీ తరువాయి

హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ-ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు. అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ- సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి

ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీసుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు-న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

### టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నా

**గద్వాల, ఆగస్ట్ 23:** టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీస్ పంపారని తెలిపారు. నోటీస్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు.

# 5 లక్షలతో పేదల ఇల్లు అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ



**హైదరాబాద్, ఆగస్ట్ 23:** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈటెల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటుందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఈ సమావేశం ఏర్పాటు చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.



## ఉత్తరాఖండ్‌లో మరోమారు వరదలు

**యువతి మృతి...మరో వ్యక్తి గల్లంతు**

**డెహ్రాడూన్,ఆగస్ట్23:** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు, వరదల పరిస్థితి కొనసాగుతోంది. చమోలి జిల్లాలోని థరాలి పట్టణంలో భారీ వర్షంతో తలెత్తిన వరదల దుర్ఘటనల్లో ఓ యువతి మృతి చెందింది. మరో వ్యక్తి జాడ తెలియకుండా పోయింది. ఈ జిల్లాలో ఇప్పటి పరిస్థితి గురించి అధికారులు శనివారం ప్రకటన వెలువరించారు. భారీ వర్షంతో ఈ పట్టణం అతలాకుతలం అయింది. అనేక చోట్ల ఇళ్ల వద్ద భారీ స్థాయిలో బురద మేటలు వచ్చి చేరాయి. అనేక మార్కెట్‌లలో అడుగుతీసి అడుగు వేయడానికి వీల్లేకుండా ఉంది. ప్రజలు ఎక్కడికక్కడ బందీ పరిస్థితిని ఎదుర్కొన్నారు.పూర్తి స్థాయిలో సహాయక చర్యలు చేపట్టినట్లు- రాష్ట్ర విపత్కర పరిస్థితుల నిర్వహణ కేంద్రం తెలిపింది. వరద కాలువ తున్ని గధేర పొంగిపొర్లుతూ సమీపంలోని పిందార్ నదిలో ఉధృత రీతిలో చేరుకునే క్రమంలో మధ్యలోని అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. దారి పొడవునా అనేక వాహనాలు బురదలో కూరుకుపొయ్యాయి. ఓ ప్రాంతంలో జరిగి,న దుర్ఘటనలో ఓ మహిళ మృతి చెందింది. వరదల తీవ్రతకు ఓ వ్యక్తి కొట్టు-కుపోయాడు. ఇప్పటికీ అనేక చోట్ల పలువురి ఆచూకి లేకుండా పోయింది. పరిస్థితిపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. మహిళ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలకు ఆదేశించారు.

## చెన్నూరు ఎస్‌బిఐ వ్యవహారంలో విస్తుపోయే నిజాలు

**రూ.12.61 కోట్ల బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణ**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బ్యాంక్ అధికారులు**




**చెన్నూరు, ఆగస్ట్ 23 :** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని ఎస్‌బీఐ-2 బ్రాంచిలో బంగారం, నగదు భారీగా అపహరణకు గురైనట్లు- అధికారులు గుర్తించారు. బ్యాంకు అధికారుల ఆడిట్ నేపథ్యంలో ఈనెల 21న ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గత 3 రోజులుగా బ్యాంకు, పోలీసు అధికారులు విచారణ జరిపారు. రూ.12.61 కోట్ల విలువైన బంగారం, రూ.1.10 కోట్ల నగదు అపహరణకు గురైనట్లు- తేలడంతో శనివారం బ్యాంకు అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకులో క్యాషియర్‌గా విధులు నిర్వహిస్తున్న మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన నరిగె రవీందర్ ప్రధాన సూత్రధారిగా అనుమానిస్తున్నారు. అతడితో పాటు- మరో తొమ్మిది మంది అనుమానితులను గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నరిగె రవీందర్, కొంగండి బీరేశ్, నరిగె సరిత, నరిగె స్వర్ణలత అలియాస్ గోపు, ఉమ్మల సురేష్, కొదటి రాజశేఖర్, గౌడ సుమన్, ఎసంపల్లి సాయికిరణ్, ఎల్.సందీప్, మోత్కూరి రమ్యలపై కేసు నమోదు చేసినట్లు- సీఐ తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టు-కుని బాధితులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ రితీశ్‌కుమార్ గుప్తా స్థానిక బ్యాంకులో విలేకరులతో మాట్లాడుతూ.. జరిగిన ఘటనపై తాము పూర్తి స్థాయిలో విచారణ జరిపి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు. బ్యాంకు ద్వారా వినియోగదారులకు ఎలాంటి ఆర్థిక నష్టం వాటిల్లదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.

## అధికారిపై కక్షతో తాగునీటిలో పురుగుల మందు

**విద్యార్థుల అస్వస్థతతో బయటపడ్డ బండారం**

**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్ట్ 23:** అధికారిపై కక్షతో గురుకుల పాఠశాల సిబ్బంది తాగునీటిలో పురుగుల మందు కలిపడంతో విద్యార్తులు అస్వతస్థకు గురయ్యారు. దీంతో వారంతా ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కలకలం రేపింది. పట్టణంలోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారి బి.వెంకన్నపై కక్షసాధింపు చర్యలో భాగంగా సైన్స్ టీచర్ రాజేందర్‌తోపాటు- మరో ఇద్దరు ఉపాధ్యాయులు, వంట మనిషి నలుగురూ కలిసి తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు- విచారణలో తేలింది. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పరామర్శించారు. సైన్స్ టీచర్ రాజేందర్ తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విద్యార్థులు.. కలెక్టర్, ఎస్పీకి తెలిపారు.



## యూరియా కొరతపై హైడ్రామా

**రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం**

**మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



**హైదరాబాద్, ఆగస్ట్ 23 :** రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

**రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కేటీఆర్ లేఖ**



**హైదరాబాద్,ఆగస్ట్ 23 :** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.


## బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి.. అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు

**వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**




హైదరాబాద్, ఆగస్ట్ 23: ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్‌ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెల్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

## సంపాదకీయం



# నిస్వార్థ రాజకీయ నేత సురవరం!

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృధ్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయ రాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బింది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు.

రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్ధత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

- అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి
- తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా
- అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్




**బెంగళూరు, ఆగస్ట్ 23:** ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్.. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లు చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాత్తాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# సల్వాజుడుం తీర్పు సుప్రీం కోర్టుది

## దానిని కేంద్రహోంమంత్రి అమిత్ షా చదివితే బాగుంటుంది

### ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23:** సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరి అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య పక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

## మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 :** బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం,శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్వీపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు




**ముంబై, ఆగస్ట్ 23:** మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్స హించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభు త్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలు పెట్టింది. ఈ మేరకు ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ.. నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## ఐదుగురు యాత్రికుల దుర్మరణం

**న్యూయార్క్, ఆగస్ట్ 23 :** అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.



# వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

మొదటి పేజీ తరువాయి

అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డా. స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం




కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటున్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందని సీఎం తెలిపారు. వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్లు పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మోహంలో ఆనందం చూడాలని కోరుకుంటున్నట్టు- తెలిపారు. ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రభలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీ-డీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు- చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మోహంలో ఆనందం చూడాలి.

## టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల ఏర్పాటు...

**సీఎం చంద్రబాబు కీలక సమావేశం**

**ప్రతి కమిటీలో 34 మంది**

**అభిప్రాయాల సేకరణకు**

**ప్రత్యేకంగా త్రిసభ్య కమిటీ**




**కాకినాడ :** టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల ఏర్పాటుపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కమిటీల నిర్మాణం, సభ్యుల నియామకంపై కీలక చర్చలు జరిగాయి. పార్లమెంట్ నియోజకవర్గ కమిటీల ఏర్పాటు కోసం ఇప్పటికే ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం తెలిసిందే. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ కమిటీలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులతో సహా మొత్తం 34 మంది సభ్యులు ఉంటారు. అలాగే, కార్యాలయ కార్యదర్శి, సోషల్ మీడియా, మీడియా కార్యదర్శులకు కూడా ఈ కమిటీల్లో స్థానం కల్పించారు. అదేవిధంగా, 28 మందితో పార్లమెంట్ స్థాయిలో అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై అభిప్రాయాలు సేకరించనున్నారు. వివిధ సామాజిక వర్గాలకు సంబంధించి 54 సాధికార సమితులను పార్లమెంట్ స్థాయిలో ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీల ఏర్పాటులో పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మరియు రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీల అభిప్రాయాలను త్రిసభ్య కమిటీ సేకరించనుంది. ఈ సమావేశంలో 75 మంది నేతలతో చంద్రబాబు చర్చలు జరిపారు. పార్టీ బలోపేతం కోసం ఈ కమిటీల ఏర్పాటు కీలకమని, సమర్థవంతమైన నిర్వహణతో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించినట్లు సమాచారం.

## మా లెక్కలు ఏం తేల్చేది

**మీ లెక్కలు ఇప్పటికే జనం తేల్చారు**

**బట్టలూడదీసినా బుద్ధిరాలేదు: చింతమనేని**



**అమరావతి :** వై నాట్ 175 అంటే వైసీపీ బట్టలు ఊడదీశారు.. జగన్ బట్టలు నైతికంగా ఊడతీశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.. అమరాతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీ నేతలు ఎవర్ని బెదిరిస్తున్నారు..? అని ప్రశ్నించారు.. ఇక, మా గొప్పతనం వల్ల మేం గెలవలేదు... వైసీపీ అరాచకాలు వల్ల గెలిచామని చెప్పుకొచ్చారు.. మా లెక్కలు తేలుస్తారా..? ఏ లెక్కలు ఉన్నాయని తేలుస్తారు? అంటూ మండిపడ్డారు.. వైసీపీకి ప్రజలు రాజకీయ గోరి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్న ఆయన.. దోపిడీదారులకు తమ అండ దండ ఉందని జగన్ నేతృత్వంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు.. జగన్ కు, అతని అనుచరులకు కాల్చి ఎక్కడ వాతలు పెట్టకూడదో అక్కడ ప్రజలు వాతలు పెట్టినా బుద్ధిరాలేదని ఫైర్ అయ్యారు.. తాను చేసిన దోపిడీకి భార్యను కేసులో ఇరికించి పారిపోయిన పేర్ని నాని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై నోరూపారేసుకుంటు-న్నాడు.. దోచుకోవడం, దోపిడీ చేయటమే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు చింతమనేని.. అధికారం ముసుగులో చేసిన అరాచక దాడులు మరిచారా? అని ప్రశ్నించిన ఆయన.. చేపల దొంగతానినికి పాల్పడ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతుగా జగన్ అనుచరవర్గమంతా వచ్చింది.. కొల్లేరుకు వలస పక్షులు వచ్చినట్లు- అప్పుడప్పుడు దెందులూరుకు అబ్బయ్య చౌదరి వస్తాడు.. ఎప్పుడు ఎప్పుడు టీ-డీపీలో చేరాలా అని అబ్బయ్య చౌదరి ప్రయత్నిస్తున్నాడు.. ఎన్నికల సమయంలో కూడా నేను గెలిచి టీ-డీపీలో చేరతానని ప్రచారం చేసుకున్నాడని మండిపడ్డారు.. ఇక, దెందులూరు నియోజకవర్గంలో చేసిన అక్రమాలపై త్వరలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## రాష్ట్రంలో యూరియా కొరత

మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొంటున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని, అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం (%జుజ ాావ్%) కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఆదాయం తగ్గి.. అప్పులు పెరిగాయి



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్దాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే.. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

## సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

మొదటి పేజీ తరువాయి



చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు- గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమీ ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను ఎక్కడ తప్పుడు సంతకాలు పెట్టలేదు... నేను ఏంటో చంద్రబాబుకు తెలుసు.... నేను మంచోడినని ఆయనే చెప్పారని గుర్తుచేసుకున్నారు.. మరోవైపు, జగన్ ఎప్పుడూ పిలిచి చెప్పిన పనులు చేయాలని నాకు చెప్పలేదు... ఎప్పుడూ పిలిస్తే అప్పుడు విచారణకు వెళ్తాను అన్నారు.. ఎనిమిది కోట్లు- దొరికిందని అసత్య ప్రచారం చేశారని మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి మండిపడ్డారు..

## కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**గుంటూరు :** కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునే విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. పీఎం జేవీకే, పీఎం సూర్యఘర్ పథకాల అమలు, క్షేత్రస్థాయి సమస్యలపై గుంటూరు కలెక్టరేట్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ.. మైనారిటీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించే పీఎంజేవీకే పథకంలో జగన్ తప్పుడు బిల్లులు పెట్టి మోసం చేశారని ఆరోపించారు. కేంద్రం నిర్వహించిన ఆడిట్‌లో ఈ విషయం వెల్లడైందన్నారు. ఆ తప్పులు సరిదిద్ది గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మైనారిటీ- రెసిడెన్షియల్ స్కూల్, జీజీహెచ్ విస్తరణ పనులు, ఆటోనగర్‌లో కార్మికుల కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రం, అంజుమన్ ల్యాండ్‌లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు- చేయనున్నట్టు- తెలిపారు. సూర్యఘర్ పథకం కోసం దరఖాస్తులు వచ్చినా.. సౌర ఫలకాల ఏర్పాటు విషయంలో ఆలస్యం జరుగుతోందన్నారు. బ్యాంకు రుణాలు, పథకానికి సంబంధించిన పోర్టల్‌లో ఉన్న ఇబ్బందులు, అధికారులు- లబ్ధిదారుల మధ్య సమన్వయ లోపాలను సరిదిద్దుతామన్నారు.

## విశాఖలో ఆహా ఏమి రుచులు

**దాడుల్లో పాచిపోయిన ఫుడ్ పట్టివేత**

**విశాఖపట్నం :** విశాఖపట్నంలో రెస్టారెంట్లు, హోటళ్ల తీరు ఇప్పటికీ మారడం లేదు. అదే పాచిపోయిన ఆహారం, అదే నిల్వ ఉంచిన నాన్ వెజ్ వంటకాలను మళ్లీ మళ్లీ వేడి చేసి కస్టమర్లకు సరఫర చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్లపై అధికారులు కొద్ది రోజుల క్రితం కొరడా ఝులిపించినా, వారి పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదు. గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది. తాజాగా విశాఖలోని ఎంవీపీలో ఉన్న 'ఆహా ఏమి రుచులు' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో 85 కిలోల పాచిపోయిన ఫుడ్ దొరికింది. పాచిపోయిన ఫుడ్ ను అధికారులు స్వాధీనం చేసుకుని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. కిచెన్ తనిఖీ చేసి పాచిన ఆహారపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత రెస్టారెంట్‌పై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే, తమ కష్టార్జిత డబ్బును ఖర్చు పెట్టి తింటున్నా, నాణ్యమైన ఆహారం లభించడటం లేదని కస్టమర్లు రెస్టారెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాచిపోయిన ఆహారం ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెస్టారెంట్ల నిర్లక్ష్యంతో ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడకుండా.. అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

● డాక్టర్ అమూల్య ప్రియదర్శిని.



**దౌల్తాబాద్, ఆగస్టు 23(సమయం న్యూస్) :** వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిని డాక్టర్ అమూల్య ప్రియదర్శిని అన్నారు. వర్షాకాలం కావడంతో ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల్లో ఆశ కార్యకర్తలతో కలిసి ANM లు డ్రై డే చేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గుండాల్ గ్రామంలో పిల్లలకు ఇచ్చే టీకా కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అప్రమత్తంగా వుండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్ రఫీ, ANM అనురాధ, అంగన్వాడీ టీచర్ నిర్మల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్వాడీలు గో బ్యాక్ సరికాదు స్థానికులు వారితో పోటీ పడండి

● ప్రముఖ న్యాయ నిపుణులు, విద్యావేత్త మహమ్మద్ అసద్



**ఖమ్మం, ఆగస్టు 23 : ( సమయం న్యూస్ )** ఇటీవల తెలంగాణలో మొదలైన మార్వాడి గో బ్యాక్ నినాదం , ఉద్యమం సరికాదని ప్రముఖ న్యాయ నిపుణులు ,విద్యావేత్త మహమ్మద్ అసద్ శనివారం ప్రకటనలో తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దేశంలో ఏ ప్రాంతం వారైనా ఏ ప్రాంతంలోనైనా వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ ఉందని , ఆ ప్రజాస్వామిక స్వేచ్ఛ లో భాగంగా మార్వాడీలు కూడా మన తెలుగు రాష్ట్రాలలో వ్యాపారం చేస్తున్నారని తెలిపారు. స్థానిక వ్యాపారులు వారితో పోటీ పడలేక ఒక సంఘటనను ఆధారం చేసుకుని మార్వాడీలు గో బ్యాక్ అనటం ఏ విధంగానూ సమర్ధనీయం , సమంజసం కాదన్నారు. విదేశాలలో మన భారతీయులు పనిచేస్తున్నారని అక్కడ ఇలాంటి వివాదం లేదని పేర్కొన్నారు. మన పాలమూరు కార్మికులు దేశవ్యాప్తంగా పొట్టకూటి కోసం వలసలు వెళ్తున్నారని, ఇలాంటి నినాదమే అక్కడ వినిపిస్తే ఎలా ఉంటుంది అంటూ ప్రశ్నించారు. కొన్ని పనులు బీహార్ పశ్చిమ బెంగాల్ కార్మికులు మాత్రమే చేస్తున్నారని , వారికి ఆ పనులలో నాణ్యత , నైపుణ్యం ఉన్నదని కాబట్టి కొన్ని నిర్మాణ పనులలో వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. దూర దృష్టి , సాంకేతిక , వ్యాపార విస్తరణ కారణంగా మార్వాడీలు అనేక రంగాలలో విస్తరించుకు పోయారన్నారు. స్థానిక వ్యాపారులు కూడా వారితో పోటీపడి విజయం సాధించాలని సూచించారు. ఏ రంగంలోనైనా పోటీ పడితేనే రాణించగలమని తెలిపారు.

## శ్రీమాతా స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** ఈరోజు అమావాస్యను పురస్కరించుకొని శ్రీమాతా స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో వరంగల్ GMH హాస్పిటల్ నందు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం నిర్వహించడానికి గల కారణం అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది అందుచేత ఈ అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం అన్నారు ఈ కార్యక్రమానికే ముఖ్యఅతిథిగా హాస్పిటల్ సూపర్డెంట్ విజయలక్ష్మి గారు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమం సమస్త అధ్యక్షురాలు ముద్దసాని మల్లిక అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ ఉపాధ్యక్షులు నన్నపు సంజీవరావు . కోశాధికారి కొత్తగట్టు కల సరోజన. బోయిని సుభద్ర.వి ఇందిరాదేవి మరియు ఇతర కార్యవర్గం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది వరకు ఆసుపత్రికి వచ్చిన ప్రజలు ఈ అన్న ప్రసాదాలను స్వీకరించారు అని తెలిపారు .గతంలో కూడా మా యొక్క సంస్థ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అందులో పేదలకు బట్టల పంపిణీ గ్రామాల్లో వైద్య శిబిరాలు వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు వేద కుటుంబాల అమ్మాయిల వివాహానికి ఆర్థిక సహాయం ఇలాంటి పలు సేవా కార్యక్రమాలు ఎన్నో చేశామని సంస్థ అధ్యక్షురాలు ముద్దసాని మల్లికా. ప్రధాన కార్యదర్శి నాన్నపు సంజీవరావు. తెలియజేశారు మా సంస్థను వరంగల్ జిల్లా కలెక్టర్ గారు కూడా పలుమార్లు ప్రశంసించడం కూడా జరిగిందని తెలిపారు

## పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాస్ యాకయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ ఈ కార్యక్రమంలో ఎర్రం రమేష్, బైరి మహేష్, పంతంగి రాకేష్, కందిక సుధాకర్, వల్లందాసు నర్సయ్య, లక్ష్మణ్, ఏలియా, రాజు, నాగరాజు మరియు వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ వలే కాంగ్రెస్ పాలన

● కే సీ ఆర్ బాటలో రేవంత్ రెడ్డి
● తెలంగాణ ఉద్యమ కారుల జే ఏ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య
● ( సమయం ఇంటర్వ్యూ లో...)



**ఖమ్మం, ఆగస్టు 23 :** గత 10 సంవత్సరాల పాటు పాలించిన బీ ఆర్ ఎస్ వలే ప్రస్తుతం కాంగ్రెస్ పాలన ఉందని, మాజీ ముఖ్య మంత్రి కే సీ ఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి సాగుతున్నారని తెలంగాణ ఉద్యమ కారుల జే ఏ సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి యం డి. షఫీ యు జమకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాటి, నేటి పాలన తీరు తెన్నులు, కే సీ ఆర్, రేవంత్ రెడ్డి లను పోల్చుతూ .... బత్తుల సోమయ్య విమర్శలు గుప్పించారు. కోట్లాది ప్రజల ఆకాంక్ష , దశాబ్దాల ఉద్యమం, వేలాది మంది ఉద్యమ కారుల త్యాగాలు, బలిదానాలు .... నేపద్యం లోభవించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఫలాలు మాత్రం తెలంగాణ ద్రోహుల దోసీలలలో పడ్డాయి. ఉద్యమకారుల ను నిర్లక్ష్యం , అవమానం తో దూరం చేసుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తన కర్మ ఫలాన్ని ఓటమితో చవిచూశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికూడా కే సీ ఆర్ బాటలో నడుస్తుండటం .... పాలకులు చరిత్ర నుంచిగుణపాటాలు నేర్చుకో లేరని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలన... ఒంటెద్దు , ఏకపక్ష ,ప్రజాస్వామిక విధానాలు , నియంతృత్వ పోకడలు.... తెలంగాణ ఉద్యమకారుల పట్ల నిర్లక్ష్యం , అమరవీరుల కుటుంబాల పట్ల అవమానియా వైఖరి , సామాన్య ప్రజల పట్ల మైండ్ గేమ్ వంటి కారణాలు.... కెసిఆర్ ఓటమికి దారితీసాయి అన్నారు. కార్బన్ కాపీ వలే అచ్చువుద్దినట్లు కేసిఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి మరో బి ఆర్ ఎస్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. పాలకులు , ప్రభుత్వాలు , తమ హామీలు , మేనిఫెస్టో లు అమలు చేయకపోవడం పైగా వీటిపై ప్రశ్నలు వేస్తుంటే సహించలేకపోవటం .... ముందస్తు అరెస్టు చేయడం ... ఈ క్రమంలో ప్రజాగ్రహాన్ని చవిచూడక తప్పలేదనారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఇలాంటి అనుభవాన్ని ఎదుర్కొనక తప్పదన్నారు. బీఆర్ఎస్ ను ఓడించడానికి అన్ని వర్గాల ప్రజలతో పాటు ఉద్యమకారులు , అమరవీరుల కుటుంబాలు కూడా ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు పల్కాయ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా తన మేనిఫెస్టో లో తెలంగాణ ఉద్యమకారు డిమాండ్లను పూర్తిగా నెరవేర్చుతామని హామీలు చేసి , విస్మరించిందన్నారు. ఇలాంటి చర్యల వల్ల పాలకులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని దుయ్యబట్టారు. హామీలు నెరవేర్చుకునేందుకు తెలంగాణ ఉద్యమకారులు పార్టీలు ,రాజకీయాలకు అతీతంగా సంఘటిత , ప్రణాళిక బద్ధంగా , నిర్మాణాత్మక ప్రజా ఉద్యమాలను తలపెడుతుందన్నారు. నిజాం రాజులు, అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ వలస పాలకుల మెడలు విరిచిన చరిత్ర కలిగిన తెలంగాణ ప్రజల ముందూ , పాలకులు ,పార్టీలు సైతం తలవంచక తప్పదని హెచ్చరించారు.

## తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్‌కు మోటార్ వాహనాల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

● ముక్కెర రామస్వామి డిమాండ్




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఏఐసిటియు ఆధ్వర్యంలో. రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ రంగం నాయకుడు md మహబూబ్ పాషా నాయకత్వన వరంగల్ చార్బౌలి నోబుల్ ఫంక్షన్ హాల్లో ఎండి .మదర్ ఎంఏ. సలాం అధ్యక్షతన ఉమ్మడి వరంగల్ జిల్లా మొదటి మహాసభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిటియువరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్ర ప్రతాప్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పెద్దాపురం రమేష్ ఏ ఐ సి టి యు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ గార్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 25 లక్షల వరకు రవాణా రంగంలో ప్రధానంగా ఆటో ట్రాలీ టాక్సీ గూడ్స్ స్కూల్ బస్సులు వంటి వాటిలలో కార్మికులు పనిచేస్తున్నారు వీరంతా ఉన్నత చదువులు చదువుకొని పీజీలు డిగ్రీలు చేసి ఉద్యోగం లేక జీవనోపాధి కోసం స్వయం ఉపాధి వెతుక్కొని జీవనం కొనసాగిస్తున్నారు అలాగే వరంగల్ ఉమ్మడి 40 వేల మంది ఆటో కార్మికులు ఆటోలు నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వంరవాణా రంగాన్ని పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి క్రమక్రమంగా కోల్పోతున్నారని రోజంతా కష్టపడి పనిచేసిన 300 రూపాయలు చేతికి రావడం లేదని కుటుంబాలను పోషించుకోలేక అప్పుల పాలై దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం ఎం.వి యాక్ట్ ముందుకు తీసుకురావడం మూలంగా కార్మికులకు ఎనలేని నష్టం వాటిల్లుతుందని అన్నారు ఆటో కార్మికులకు డ్రైవింగ్ చేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగిన గాయపడిన ప్రభుత్వాల నుండి ఎలాంటి సహాయం అందడం లేదన్నారు తక్షణమే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కార్మికులకు చలాన్లు పెనాల్టీలు జైలు శిక్షలు వేయకుండా కార్మికులకు ప్రభుత్వాలు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏఐసిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ మహాసభ అనంతరం 33 మంది తోని నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా మదర్ ఉపాధ్యక్షులు ఎం ఏ సలాం డి రమేష్ లతీఫ్ బాబు సంపత్ రహమతుల్లా ప్రధాన కార్యదర్శిగా తాటికాయల రత్నం సహాయ కార్యదర్శులు దస్తగిరి యాకయ్య రాము ముస్తఫా పాషా బిక్షపతి గార్లను ఎన్నుకోవడం జరిగింది ఎంజీఎం .పోచం మైదాన్ .లేబర్ కాలనీ .రైల్వే స్టేషన్ .డి మార్ట్ .వర్ధన్నపేట్ నర్సంపేట. కరీమాబాద్ రంగసాయిపేట .సంగెం గీసుకొండ హనుమకొండ ధర్మసాగర్ .హసన్పర్తి తదితర ప్రాంతాల నుండి 200 మంది ఆటో కార్మికులు హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ఏ ఐ సి టి యు జిల్లా నాయకులు ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ .రాజు .నాగరాజు వహీదు .కొత్తపెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

### ఓటు చోరీకి పాల్పడినట్టు నిరూపించిన రాహుల్ గాంధీకి మద్దతు తెలుపుతూ..

## ర్యాలీతో పాటు ధర్నా జరిపేటి జైపాల్







**శేరిలింగంపల్లి ఆగస్టు23 సమయం న్యూస్, :** ఎలక్షన్ కమిషన్ నరేంద్ర మోడీ ప్రభుత్వం కుమ్మక్కై ఓట్ చోరీకి పాల్పడినట్టు నిరూపించిన రాహుల్ గాంధీకి మద్దతు తెలుపుతూ శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ ధర్నాకుముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ అధ్యక్షతన జరిగింది . కార్యక్రమంలో భాగంగా చందానగర్ అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ. నినాదాలతో పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. ఈ ధర్నాలో భాగంగా యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎన్.ఎస్.యు.ఐ స్టూడెంట్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పది డివిజన్ల కార్పొరేటర్ల వార్డులలో లైబ్రరీల అభివృద్ధి బిల్డింగుల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

● భేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి ఆగస్టు 23 సమయం న్యూస్. :** పది డివిజన్ల కార్పొరేటర్ల వార్డులలో లైబ్రరీల అభివృద్ధి, బిల్డింగుల ఏర్పాట్లు చేయాలని బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్,బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సంయుక్తంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు,అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యేను కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 10 డివిజన్లలో లైబ్రరీ లు ఏర్పాటు చేసి ప్రయోజనకర పుస్తకములు, గ్రంథాలయ అభివృద్ధిచేసి ప్రజలకు సహాయంవంతంగా యువతకు.మహిళలకు సీనియర్ సిటిజన్స్ కు ఎగ్జామ్స్ ప్రి ఉంటుందని పెద్ద ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే వాళ్లకు కూడా , కోచింగ్ తీసుకునే వాళ్లకు ఉపయోగకరంగా గ్రంథాలయలను అభివృద్ధి చేయాలని వినతి పత్రం అందజేశారు,బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామ చంద్ర యాదవ్,బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ సమర్పించి విన్నవించడం జరిగింది. లైబ్రరీ ప్రయోజనాల గురించి కూడాతెలుపడం జరిగింది. ఈ వినతి పత్రంలో తారానగర్ లైబ్రరీ పూర్తిగా మూసివేయబడింది,పాత మున్సిపల్ ఆఫీస్ ప్రస్తుత శేర్లింగంపల్లి కార్పొరేటర్ కార్యాలయం వద్ద ఉన్న గ్రంథాలయము అంతంత మాత్రమే కేవలం దినపత్రికలకు మాత్రమే పరిమితం అయిపోయిందని మీడియా సమాచారం మేరకు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో గ్రంధాలయ సెస్ పన్ను రూపంలో చెల్లించిన డబ్బులు చాలా వరకు మిగిలిపోయి ఉన్నవి. జిహెచ్ఎంసి లో 35 కోట్ల వరకు గ్రంథాలయ పన్ను వసూలు చేసింది ఉందని సమాచారం తెలియజేసుకుంటూ దయచేసి తప్పక గ్రంథాలయ అభివృద్ధిలో భాగంగా కొన్ని బిల్డింగ్ లు నిర్మాణం చేసి పది కార్పొరేటర్ కార్యాలయలలోని వీలైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని వ్యక్తిగతంగా కూడా విన్నవించుకొని అన్ని విషయాలు తెలపడం జరిగింది.

# తుది శ్వాస విడిచిన పోరు బిడ్డ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి

● నివాళులర్పించిన సివిఆర్ ఫౌండేషన్.





**శేరిలింగంపల్లి ఆగస్టు 23 సమయం న్యూస్ :** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ సి ఆర్ ఫౌండేషన్ సలహాదారు , మాజీ గౌరవ అధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి శనివారం కొండాపూర్ లోని సి ఆర్ ఫౌండేషన్ హాలులో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. సి.ఆర్ ఫౌండేషన్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వర రావు, కోశాధికారి చెన్నకేశవరావు.సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపన దగ్గర నుండి పలు ఉన్నత హోదాలలో ఫౌండేషన్ అభ్యున్నతికి తుది శ్వాస వరకు కృషి చేశారని, పార్లమెంట్ సభ్యునిగా భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ,కార్మిక- కర్షక, పీడత ప్రజల హక్కులు రక్షించడానికి శాయశక్తుల కృషి చేశారని ఈ సందర్భంగా ప్రసంగించిన సీ ఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి. చెన్నకేశవ రావు, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ శ్రీమతి జోశ్యభట్ల కల్పన పేర్కొన్నారు. కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సంతాపం ప్రకటిస్తూ ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు,సుధాకర్ రెడ్డి సతీమణి బీ.వీ విజయలక్ష్మి కుమారులు నిఖిల్,కపిల్ తదితర కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.వృద్ధాశ్రమ సలహా కమిటీ సభ్యులు డాక్టర్ మండవ గోపీచంద్, తమ్మారెడ్డి తాన్య, యన్. రాజేంద్ర రావు, మహిళాసంక్షేమ కేంద్రం కమిటీ సభ్యులు శ్రీమతి వి. లలిత, . సీనియర్ పాత్రికేయులు డాక్టర్. ఏబికె ప్రసాద్, సీనియర్ వైద్యురాలు డాక్టర్ ప్రతిభ, సిపిఐ శేరిలింగంపల్లి మండల కార్యదర్శి రామకృష్ణ, వారి సతీమణి శేర్లింగంపల్లి మహిళా మండల కార్యదర్శి వరలక్ష్మి, విశ్రాంత సైంటిస్ట్ మల్లంపాటి వెంకటేశ్వరరావు , వృద్ధాశ్రమ మేనేజర్ శ్రీనివాస్, వృద్ధాశ్రమ వాసులు,విద్యార్థినిలు తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# యూరియా కొరత అన్నదాత కుతకుత.

- తెల్లవారు జాము 4 గంటలకు చెప్పులతో క్యూలైన్.
- పోలీస్ పహారాలో యూరియా పంపిణీ.
- 570 బస్తాలకు 1500 మంది రైతులు క్యూలైన్.
- వరుసక్రమం లో చెప్పులు.





**రాయపోల్ ఆగస్టు 23.** యూరియా కోసం రైతులు కష్టాలు పడుతున్నారు. ఎరువుల కొరతతో రైతులు ఎరువుల దుకాణాల ఎదుట కిలోమీటర్ల మేర క్యూల్లో నిలబడి అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేచి చూసినా యూరియా దొరకక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సిద్దిపేట జిల్లా పలు మండలాల్లో ఇదే పరిస్థితి కనిపించింది. రైతులు ఎరువులు అందక నిరాశ చెందుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై పంటలు పెరుగుతున్న తరుణంలో యూరియా లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో రైతులు ఎరువుల డిపోలు, సహకార సంఘాల ఎదుట గుమికూడగా, పోలీసుల పర్యవేక్షణలో టోకెన్లు ఇచ్చి పరిమితంగా ఎరువులు పంపిణీ చేస్తున్నారు. అయినా సరిపడా యూరియా అందక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వరి నాట్లు పూర్తయ్యాయి. మొక్కజొన్నకు రెండోదప యూరియా వేసే సమయం వచ్చింది. యూరియా అత్యవసరమైంది.సిద్దిపేట జిల్లా అంకిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద ఫర్టిలైజర్ షాప్ లోకి 570 బస్తాల యూరియా రావడంతో శనివారం రైతులు క్యూలైన్ ఉదయం నాలుగు గంటలకు రైతులు వేచి ఉన్నారు. యూరియా కోసం పొద్దున్నే లేచి కడుపు మార్చుకొని వచ్చి పరుగులు పెడుతూ బారులు తీరి పడిగాపులు కాస్తున్నారు. ఇలా వారం రోజుల నుంచి కొంతమంది రైతులు తిరుగుతున్నా యూరియా దొరకడం గగనంగా మారిందని, పంటలకు యూరియా వేసే తరుణంలో ప్రభుత్వం నిబంధనలు విధించి ఒక రైతుకు ఒక యూరియా బస్తా ఇవ్వడం ఏంటని రైతులు మండిపడుతున్నారు. మండలానికి సరిపడా యూరియా అందించి రైతులు సాగుచేసిన పంటలను కాపాడుకునేటట్లు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని, అధికారులను రైతులు డిమాండ్ చేస్తున్నారు. కాగా రైతులు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రావడంతో వ్యవసాయ అధికారులు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వగా తొగుట సీఐ షేక్ లతీఫ్,బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి, రాయపోల్ తాహసిల్దార్ కృష్ణమోహన్,ఆర్ఐ రాజమల్లు,ఏఎస్ఐ కృష్ణంరాజు, మండల వ్యవసాయ అధికారి నరేష్,ఏఈఓ లు స్వర్ణలత,ప్రవీణ్ తదితరులు రైతులకు టోకెన్లు అందజేశారు. అయినప్పటికీ చాలామంది రైతులు యూరియా దొరకకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

# బ్లేడ్లు మింగిన ఆటోడ్రైవర్.. ఆపరేషన్ లేకుండా బయటకు తీసిన గాంధీ ఆసుపత్రి వైద్యులు,

### కుటుంబ కలహాలతో 8 షేవింగ్ బ్లేడ్లు మింగిన ఆటో డ్రైవర్




**హైదరాబాద్ ఆగస్టు 23 సమయం న్యూస్ :** గాంధీ ఆసుపత్రిలో చేర్పించిన కుటుం బ సభ్యులు చేర్పించారు, గాంధీ ఆసుపత్రి వైద్యులు ఆపరేషన్ లేకుండానే చికిత్స చేయాలని వైద్యుల నిర్ణయం ప్రత్యేక వైద్య ప్రక్రియతో మలం ద్వారా బయటకు వచ్చిన 16 బ్లేడ్ ముక్కలు మూడు రోజుల చికిత్సతో పూర్తిగా బయటికి వచ్చాయి, అనంతరం కోలుకున్న బాధితుడు విజయవంతంగా చికిత్స పూర్తి చేసి గాంధీ ఆసుపత్రి వైద్యులు డిశ్చార్జ్ చేసి పంపించారు, వైద్యులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి వైద్యులు అరుదైన ఘనత సాధించారు. కుటుంబ కలహాల కారణంగా క్షణికావేశంలో 8 షేవింగ్ బ్లేడ్లను ముక్కలు చేసి మింగేసిన ఓ వ్యక్తికి ఎలాంటి శస్త్రచికిత్స చేయకుండానే వైద్యులు తొలగించారు. అత్యంత క్లిష్టమైన ఈ కేసులో వైద్యులు తమ నైపుణ్యంతో మూడు రోజుల్లోనే కడుపులోని 16 పదునైన బ్లేడ్ ముక్కలను సురక్షితంగా బయటకు రప్పించారు.మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ మహమ్మద్ ఖాజా (37)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నెల 16న కుటుంబంలో జరిగిన గొడవతో ఆవేశానికి లోనైన ఖాజా 8 షేవింగ్ బ్లేడ్లను రెండేసి ముక్కలుగా చేసి మింగేశాడు. కాసేపటికే కడుపులో తీవ్రమైన నొప్పి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించారు

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహాన్ని మగ్దుమ్ భవన్ లో రేపు మధ్యాహ్నం మూడు గంటలకు సందర్శనకు ఉంటుంది




**శేరిలింగంపల్లి ఆగస్టు 23 సమయం న్యూస్ :** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ (సి ఆర్ ఫౌండేషన్), సలహాదారు, మాజీ అధ్యక్షులు, మాజీ అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి గత రాత్రి హైదరాబాదులో తుది శ్వాస విడిచారని తెలియజేయడానికి చింతిస్తున్నామన్నారు, సుధాకర్ రెడ్డికి నివాళులర్పించేందుకు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కొండాపూర్ లోని సిఆర్ ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి వచ్చి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దివంగత నేత సురవరం సుధాకర్ రెడ్డి పార్థీవ దేహం ప్రజల సందర్శనార్థం రేపు ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకూ సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్ లో పార్థివదేహాన్ని ఉంచబడుతుంది. తదుపరి సురవరం సుధాకర్ రెడ్డి పార్థివ దేహం గాంధీ మెడికల్ కాలేజ్ కు అప్పగించబడుతుంది.ఆయన నేత్రాలు ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి దానం చేయబడినవి.

# అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన

● బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్



**భద్రాద్రి కొత్తగూడెం , ఆగస్టు 23 : (సమయం న్యూస్):** మోసపూరిత వాగ్దానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా కొనసాగు తోందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్ విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను నెరవేర్చే విషయంలో నిర్లక్ష్య వైఖరిఅవలంబిస్తుందన్నారు. ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ సెంటర్ నుండి బిజెపి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రైతుల సంక్షేమాన్ని సీఎం రేవంత్ రెడ్డి గాలికి వదిలేశారన్నారు. వ్యవసాయ పంటలకు యూరియాను సరిపడా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ , పైడిపాటి రవీందర్, జల్లారపు శ్రీనివాసరావు, టౌన్ ప్రెసిడెంట్ సాగర్ రెడ్డి, జీవీకే శివ, బడిషా శివాజీ, నవీన్ కుమార్, కవిత, రమాదేవి, గౌరీ, సంపత్, సాంబశివరావు, రాము, వెంకన్న, అరుణ, ధనలక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ప్రభుత్వ ఐటీఐలో ఆధునాతన కోర్సులకు ప్రవేశాలు ప్రారంభం

**రాయపోల్,ఆగస్టు23:** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటీఐ & అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ATC), దుబ్బాకలో 2025 విద్యాసంవత్సరానికి కొత్త అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పలు కోర్సులు అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు తెలిపారు.

అందుబాటులో ఉన్న కోర్సులు:

1. Electrician (NSQF) - 2 సంవత్సరాలు – సీట్లు: 20
2. Fitter (NSQF) - 2 సంవత్సరాలు %–% సీట్లు: 20
3. CNC Machining Technician (NSQF) - 2 సంవత్సరాలు – సీట్లు: 24
4. Engineering Design Technician (NSQF) - 1 సంవత్సరం – సీట్లు: 20
5. Industrial Robotics and Digital Manufacturing Technician (NSQF) – 1 సంవత్సరం – సీట్లు: 40
6. Manufacturing Process Control and Automation Technician (NSQF) - 1 సంవత్సరం – సీట్లు: 40
7. Mechanic Electric Vehicle (NSQF) - 2 సంవత్సరాలు – సీట్లు: 24
8. Virtual Analysis and Designer - FEM (Finite Element Method) (NSQF) - 2 సంవత్సరాలు – సీట్లు: 24

అన్ని కోర్సులకు కనీస అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత.

ముఖ్య నైపుణ్యాలు:పారిశ్రామిక ఆటోమేషన్, రోబోటిక్స్, ఎలక్ట్రిక్ వెహికల్ అసెంబ్లీ & రిపేర్, CNC మిషినింగ్, CAD & CAM, 3D మోడలింగ్, ప్రొడక్ట్ డిజైన్, స్మార్ట్ సిస్టమ్స్, హైడ్రాలిక్స్, వర్చువల్ వెరిఫికేషన్ వంటి ఆధునిక టెక్నాలజీలు.

ఉపాధి అవకాశాలు:ఆటోమేషన్ టెక్నీషియన్,,EV టెక్నీషియన్,CNC ఆపరేటర్,CAD డిజైనర్,రోబోటిక్స్ మెయింటెనెన్స్ టెక్నీషియన్,ప్రొడక్షన్ సూపర్‌వైజర్,డిజైన్ ఇంజినీర్

ముఖ్యంగా, అన్ని కోర్సులు ఫ్యూచరిస్టిక్ జాబ్స్కు అనుగుణంగా రూపకల్పన చేయబడి, విద్యార్థులకు 100% ప్రముఖ కంపెనీలలో ప్లేస్‌మెంట్ గ్యారంటీ అందించబడుతుందని ఐటీఐ అధికారులు తెలిపారు.అవసరమైన పత్రాలు: SSC మెమో, బోనాఫైడ్ సర్టిఫికేట్, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, కాస్ట్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, మొబైల్ & ఇమెయిల్ ఐడీ.మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన వారు:ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఐటీఐ దుబ్బాక

సెల్: 9542258788, 8499084414 ను సంప్రదించాలి.

# స్థానిక సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం



**బాన్సువాడ ఆగస్టు 23 (సమయం న్యూస్) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది బాన్సువాడ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలని శనివారం మండల తహసిల్దార్ వరప్రసాద్ కు భాజపా నాయకులు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా బిజెపి మండల రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అమలు కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను మోసం చేసిందని ఆరుగ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెడుతుందని ప్రజల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు రైతులకు సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తామని ఇప్పటివరకు రైతులకు అందలేదని ఇప్పటికైనా గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామాలలో దోమల బెడద కుక్కల బెడద కోతుల బెడద నివారించాలని లేనిపక్షంలో భాజప ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారుఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి బిజెపి రూరల్ మండల్ ఇన్చార్జ్ చిదుర సాయిలు జిల్లా కౌన్సిల్ సభ్యులు తూప్తి శివప్రసాద్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చీకట్ల రాజు మండల ప్రధాన కార్యదర్శి దత్తు కుమార్ మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా బిజెపి నాయకులు నాగరాజు సాయి రెడ్డి లక్ష్మణ్ సంతోష్ దత్తు హనుమాన్లు సురేష్ సందీప్ ప్రకాష్ మోహన్ విశ్వనాథ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన




**- నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ.**

**సంగారెడ్డి ఆగస్టు23( సమయం న్యూస్).:** మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా శనివారం సంగారెడ్డిలోని తార డిగ్రీ కాలేజీలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ %–% "యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వ మిషన్ పరివర్తన' కార్యక్రమం జరుగుతోంది. ఎవరైనా మత్తు పదార్థాలను సేవిస్తుంటే లేదా విక్రయిస్తుంటే 14446 లేదా 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించవచ్చు అని తెలిపారు. అలాగే బేటీ బచావో బేటీ పడావో వంటి కార్యక్రమాలు, యువతకు కౌన్సిలింగ్ కూడా జరుగుతోందని వివరించారు.పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ –%విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి. మత్తు పదార్థాలు వినియోగించడం, విక్రయించడం చట్టపరమైన నేరం. కఠిన కారాగార శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. తదనంతరం అధికారులు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై పోస్టర్లు ఆవిష్కరించారు. విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, క్రైమ్ బ్రాంచ్ అధికారి రమేష్, తార డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జగదీశ్వర్, జిల్లా ఆరోగ్య, విద్య విస్తరణ అధికారి శ్రీనివాస్ రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# 2025-26 ఖరీఫ్ వడ్ల కొనుగోలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

- **2024-25 సీజన్ ఖరీఫ్ CMR డెలివరీలు త్వరగా పూర్తి చేయాలి**
- **అదనపు కలెక్టర్ మాధురి**

**సంగారెడ్డి ఆగస్టు23( సమయం న్యూస్). :** జిల్లాలో ఖరీఫ్ వడ్ల కొనుగోలు సాఫీగా జరగడం కోసం సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ మాధురి అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో పౌర సరఫరాల శాఖ , పీడీ డి ఆర్ డి ఓ , సహకార శాఖ ,జిల్లా మార్కెట ింగ్ శాఖ, రెవిన్యూ, వ్యవసాయశాఖ , రైసమిలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు , కార్యదర్శి ,పలు విభాగాల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ... రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సహకార శాఖ , పీడీ డి ఆర్ డి ఓ లను కొనుగోలు కేంద్రాల జాబితా వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులు తమ వడ్లను సులభంగా అమ్ముకునేలా సదుపాయాలు కల్పించాలని, తూకం యంత్రాలు, గోడౌన్లు, తాత్కాలిక నిల్వ సదుపాయాలు వంటి మౌలిక వసతులు కూడా సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను సమీప గ్రామాలకు దగ్గరగా ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా లో వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి మండలంలోని పంట సాగు పరిస్థితులు, పంటల వృద్ధి దశలు, అంచనా దిగుబడులపై స్పష్టమైన నివేదికను తయారు చేయాలని సూచించారు. రైతుల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, వాస్తవిక అంచనాలు మాత్రమే ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు ప్రతి రైస్ మిల్లును క్రమం తప్పకుండా సందర్శించాలని స్పష్టం చేశారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ ను గడువులోగా పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సంవత్సరం 2025 సెప్టెంబర్ 12వ తేదీ లోపు కస్టమ్ మిల్లింగ్ రైస్ మొత్తం పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఇంకా మిగిలిన సిఎంఆర్ డెలివరీ వెంటనే పూర్తి చేయాలని మిల్లర్లను ఆదేశించారు.రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిందేనని, ఆలస్యం చేయరాదని ఆదేశించారు . ఈ సమావేశంలో పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , పౌరసరఫరాలశాఖ అధికారిణి బాలసరోజ , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి , జిల్లా వ్యవసాయశాఖ నుండి శ్రీదేవి జిల్లా మార్కెటింగ్ అధికారి, డిప్యూటీ తహసీల్దార్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణపై ఎస్పీ కె. నారాయణ రెడ్డిసమీక్షా



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణపై వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి. ఈరోజు జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజలలో ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, పోక్సో, మరియు రేప్ కేసుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, పాఠశాలలకు వెళ్లి బాలికలకు 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' గురించి వివరించాలని సూచించారు. ఇది పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అధికారులు తమ సిబ్బందితో నిరంతరం సమావేశాలు నిర్వహించుకొని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని ఎస్పీ సూచించారు. కేసుల ఇన్వెస్టిగేషన్ నాణ్యతను పెంచి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా 'కన్విక్షన్ రేట్' (నేరస్తులకు శిక్ష పడే శాతం) పెంచాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం అందేలా చూడాలని స్పష్టం చేశారు.ఏహెచ్‌టియు (AHTU), "షీ" టీమ్స్, మరియు భరోసా సెంటర్ల సిబ్బంది ప్రజలు, పాఠశాలల విద్యార్థులలో అవగాహన కల్పించాలని ఎస్పీ తెలిపారు. బాల్య వివాహాలు మరియు పోక్సో కేసుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని చెప్పారు. డీఎస్పీ స్థాయి అధికారులు తమ పరిధిలో ప్రతి నెల 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్' నిర్వహించి, ప్రజలకు మరింత దగ్గర కావాలని సూచించారు.జిల్లాలో గ్యాంగ్ నేరాల పైన దృష్టి పెంచాలని ఎస్పీ అన్నారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. అక్రమంగా మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేసి, వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉత్సవ మండపాలు, నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచాలని కోరారు. ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించి, నిబంధనలను పాటించాలని సూచించారు. ఉత్సవాల్లో డీజేలను నిషేధించామని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు, డీఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జలమండలిలో AI సాంకేతికత

**హైదరాబాద్, ఆగస్టు 23(సమయం న్యూస్) :** ఛ విశ్లేషణతో వేగంగా సమస్యల పరిష్కారానికి AI దన్ను అధునాతన సాంకేతికతతో టాప్ టెన్ ఫిర్యాదుల వినియోగదారుల చిట్టాఛ సంవత్సరంలో 674 ట్యాంకర్ బుక్ చేసిన అపార్ట్మెంట్ వాసులు..ఆకస్మికంగా అపార్ట్మెంట్ ను సందర్శించిన జలమండలి ఎండీ.. ఛ ఇంకుడు గుంతల ప్రాముఖ్యం స్థానికులకు వివరించిన అశోక్ రెడ్డి శాశ్వత పరిష్కారం కోసం.. సత్వర చర్యలుతాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ, అధునాతన సాంకేతికత వినియోగంలో దేశంలో ఇతర బోర్డుల కంటే ఉన్నతంగా ఉన్న జలమండలి.. ఇప్పుడు వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడానికి (ఆర్టిఫిషల్ ఇంటర్ఫేస్) అనే అధునాతన సాంకేతికతను వినియోగిస్తోంది. జలమండలి గత సంవత్సర కాలంలో మెట్రో కస్టమర్ కేర్(ఎంసీసీ)లో నమోదు అయినా ఫిర్యాదులను ద్వారా కొన్ని రోజులగా ఐటీ విభాగపు అధికారులు విశ్లేషిస్తున్నారు.గత సంవత్సర కాలంలో ఎంసీసీలో నమోదైన ఫిర్యాదులను, ట్యాంకర్ బుకింగ్ వివరాలను సాంకేతికత సాయంతో గత కొన్ని రోజులుగా విశ్లేషిస్తున్నారు. ఈ విశ్లేషణలో ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందుతున్నాయో, ఏయే ప్రాంతాల నుంచి అధిక ఫిర్యాదులు, తరుచూ నమోదవుతున్న ఫిర్యాదులను వివిధ కోణాల్లో విశ్లేషిస్తున్నారు.అలాగే, గత సంవత్సర కాలంగా ట్యాంకర్ బుకింగ్ ల వివరాలతో ఏయే డివిజన్ లో అత్యధికంగా బుకింగ్ లు అవుతున్నాయో, ఏయే ప్రాంతాలతో పాటు అత్యధికంగా ట్యాంకర్ లను బుక్ చేసిన వినియోగదారుల వివరాలను సైతం, AI సాంకేతికతతో విశ్లేషించారు.కాగా గత సెప్టెంబరు 1 నుంచి.. ఇప్పటివరకు 6 లక్షల 50 వేలకు పైగా వివిధ సమస్యలపై ఫిర్యాదులు జలమండలి కస్టమర్ కేర్ కు అందగా, 12 లక్షలపైగా వాటర్ ట్యాంకర్ లను వినియోగదారులు బుక్ చేసుకున్నారు.ఈ ప్రాంతంలో గత వేసవిలో అత్యధిక ట్యాంకర్ బుకింగ్స్ నమోదు అయినట్లు AI సాంకేతికత ద్వారా గుర్తించారు. అలాగే జలమండలి మొత్తం ఓ ఆర్ ఆర్ పరిధిలోని కీలక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రారంభించింది.ఈ వివరాలతో.. అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన టాప్ 10 వినియోగదారులను AI సాయంతో గుర్తించారు. అందులో అత్యధికంగా ట్యాంకర్ బుక్ చేసిన ప్రాంతాలలో ప్రగతినగర్ లోని సాహితి రెసిడెన్సీ అపార్ట్మెంట్ గత సంవత్సరంలో 674 వందలకు పైగా ట్యాంకర్ లను బుక్ చేసినట్టు తేల్చారు.

ఈ నేపథ్యంలో ప్రగతీనగర్ లో నీటి సరఫరా, అత్యధిక ట్యాంకర్ బుకింగ్ వివరాలతో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులతో కలిసి, సమస్యాత్మక ప్రాంతాలను స్థానికులతో పర్యటించారు. ఈ ప్రాంతాల్లో గతంలో మున్సిపాలిటీలో ఉన్నప్పుడు 15 రోజులకోసారి నీటి సరఫరా ఉండేదని, తరువాత జలమండలి చొరవతో పైపు లైన్లు మంజూరు చేయడంతో.. వారానికి ఒకసారి మంచి నీరు సరఫరా జరిగిందని స్థానికులు ఎండీకి చెప్పారు. అలాగే రెండు నెలల రెండు రోజులకు ఒక సారి తాగునీటి సరఫరా అవుతోందని.. అలాగే, రోజు విడిచి రోజు నీటి సరఫరా అందేలాగా స్థానికులు జలమండలి ఎండీకి విన్నవించుకున్నారు. అందుకే ఎండీ రోజు విడిచి రోజు నీటి సరఫరా చేపట్టవలసిన పనులను అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ సంపుకు ప్రత్యేక ఫీడర్ మెయిన్ అభివృద్ధి చేస్తే ఈ సమస్య తీరిపోతుందని, దానికి రూ.3 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు ఎండీకి వివరించారు. దానికి వెంటనే ప్రతిపాదనలను పరిశీలించిన ఎండీ, వెంటనే పనులు చేపట్టాలని ఆమోద ముద్ర వేశారు.ఈ ప్రగతినగర్ ఎత్తైన ప్రాంతాల్లో ఉండటం, భూగర్భంలో ఎక్కువగా రాళ్లు కూడి ఉండటంతో.. బోర్లు సఫలం కాక, సఫలమైన వేసవిలో అంటడిగి పోవడంతో.. ఈ ప్రాంతవాసులు త్రాగునీరుకోసం జలమండలిపై అధారపడుతున్నట్లు గుర్తించారు. వీటితోపాటు వందకు పైగా గృహ సముదాయాలకు ఇంకుడు గుంతలు లేకపోవడంతో జలమండలి ట్యాంకర్ల మీద వేసవిలో ఆధారపడుతున్నట్లు విశేషిం చారు.ఈ నేపథ్యంలో ఆరు వందలకు పైగా వాటర్ ట్యాంకర్ లను బుక్ చేసిన అపార్టుమెంటును అధికారులతో కలిసి సందర్శించారు. అపార్టుమెంటు ప్రాంగణంలో పాడైన బోర్ వెల్ ను గుర్తించిన ఎండీ వాటిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని అపార్టుమెంటు వాసులకు సూచించారు. అలాగే, విశాలమైన అపార్టుమెంటు ఆవరణలో కొన్ని ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేసుకుంటే భూగర్భ జలాలు పెరిగి ఆవరణలోని బోరు పనిచేసే అవకాశం ఉంటుందని, తద్వారా వచ్చే వేసవిలో ట్యాంకర్ బుక్ చేసే అవసరం రాదని ఈ సందర్భంగా ఎండీ వివరించారు. దానికి అవసరమైన సాంకేతిక సహాయం జలమండలి స్థానిక అధికారులు అందజేస్తారని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీజీఎం ఆనంద్ నాయక్, జీఎం సుబ్బారాయుడు, డీజీఎం చంద్ర మోహన్, మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తే

# వ్యాధులు దరి చేరవు..కలెక్టర్

- నార్సింగ్ మండలం పీ హెచ్ సీ ని తనిఖీ చేసిన కలెక్టర్



**నార్సింగి ఆగస్టు23( సమయం న్యూస్).:** నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తనిఖీ చేశారు. ఆస్పత్రి లో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను ఆయన పరిశీలించారు. మందుల నిల్వల రిజిస్టర్, సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఆసుపత్రి నిర్వహణపై.వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్న టీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్ లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని ల్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్ పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గత నెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడుతూ వైద్య చికిత్సలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వారి నుంచి అతి భారీ వర్షాలు పడటం జరిగినదని మూడు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టినవని సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటివ్యాధులు, విష జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ప్రతి ఇంటిని సందర్శించి నీరు నిలువకుండ తొలగిస్తున్నారని దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించిప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ ప్రజలకు హితవు పలికారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి
- కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు





**నిజామాబాద్, ఆగస్టు 22( సమయం న్యూస్). :** మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాల్ద గ్రామంలో పనుల జాతరలో భాగంగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. డిచ్ పల్లి మండలం ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఒడ్డెన్న అనే రైతుకు మంజూరు చేసిన పశువుల కొట్టం నిర్మాణానికి కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాల్ద గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, అంగన్వాడి భవనాలు, పశువుల కొట్టాలు, కోళ్ల ఫారాలు, గొర్రెల షెడ్లు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్క నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనే 33 అంగన్వాడి భవనాలను ఏకకాలంలో చేపట్టడం జరుగుతోందని వివరించారు. పేదల సంక్షేమం, పల్లెల అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. బిల్లుల కోసం ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని, పైరవీలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తోందని అన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కూడా అర్హులకు కేటాయిస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత దిశగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ యూనిట్లు, క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళా మార్ట్ లు తదితర వాటిని కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరోసా, రైతు బీమా, కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువులు, విత్తనాల పంపిణీ చేస్తున్నామని అన్నారు. సమాజంలో నిరుపేదలు కూడా గౌరవప్రదమైన జీవనాలు వెళ్ళదీయాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని కోరారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోందని అన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి కొత్త చట్టం రూపొందించి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపడుతూ పరిష్కరించడం జరుగుతోందన్నారు. కొత్తగా రూపొందించిన భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థతో పాటు సాదా బైనామా, పీ.ఓ.టీ భూములకు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరించేలా మార్గదర్శకాలను చేర్చిందని తెలిపారు. హైకోర్టు వెలువరించే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. లబ్దిదారులైన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం సెర్ప్, మెప్మాల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని వివరించారు. కాగా, లబ్దిదారులు అనవసర ఆడంబరాలకు పోయి గృహ నిర్మాణం వ్యయాన్ని పెంచుకుని అప్పుల ఊబిలో కూరుకుపో కూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రానున్న వారం పది రోజులలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల జాతరలో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను విరివిగా చేపడుతూ, గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని హితవు పలికారు. నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పం చాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కరాటే కళ్యాణిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**హైదరాబాద్, ఆగస్టు 23(సమయం న్యూస్) :**

సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణి మరియు బీజేపీ నాయకుడు వెంకట్ రెడ్డి మీద చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రూప్ మహిళలు బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డి కి ఫిర్యాదు కాపీని అందజేశారు. ఎన్.బి.టి నగర్ మార్కెట్ లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏమిటని మండిపడ్డారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏమిటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తీవ్రంగా కలిచి వేసిందని అన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణి పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

# నూతన గ్రంథాలయాల భవనాల నిర్మాణానికి సహకరించండి

- కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు.



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు23( సమయం న్యూస్).:** జిల్లాలోని చంద్రుగొండ దమ్మపేట మండల కేంద్రాల్లో నూతన గ్రంథాలయ భవనాల నిర్మాణం కొరకు సహకరించాలని కోరుతూ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత రోజుల్లో గ్రంథాలయాలకు మరింత ఆదరణ పెరిగిందని, పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత పెద్ద ఎత్తున గ్రంథాలయాల పై ఆధారపడి చదువుకుంటున్నారని చెప్పారు. వారికి సరైన వసతులు కల్పిస్తే మరింతగా అభివృద్ధి పథంలో సాగేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ సమన్వయంతో ముందుకు సాగుతూ నూతన భవనాలను నిర్మించుకుందామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ వాసం రాణి,మండల నాయకులు వాసం శ్రీను, చిన్ని, చెట్టి యువజన నాయకులు, భవన నిర్మాణ దాత కక్కిరాల రమేష్,చిట్టిబాబు, పగడాల రాంబాబు, అత్తులూరి రాంబాబు మాజీ సర్పంచ్,శివ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో తమ పండుగలు జరుపుకోవాలి.

- కోస్గి ఎస్సై బాలరాజు



**కోస్గి, ఆగస్టు 23(సమయం న్యూస్) :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ IPS ఆదేశాల మేరకు రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి పండుగల సందర్భంగా కోస్గి పోలీస్ స్టేషన్లో అన్ని మతస్తుల పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆర్గనైజర్లు ప్రజాప్రతినిధులు, మండల అధికారులతో శాంతి సమావేశం నిర్వహించి ప్రజలంతా ఉత్సవాలు శాంతియుతంగా, పరస్పర గౌరవంతో తమ పండుగలు జరుపుకోవాలని కోస్గి ఎస్సై బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... రాబోయే పండుగలను ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలు శాంతియుత వాతావరణం జరుపుకోవాలని ఉత్సవాల ర్యాలీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా జరగాలని అందుకు కావలసిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. డిజె సౌండ్ సిస్టమ్స్ అధిక శబ్దం చేసే పరికరాలకు అనుమతి లేదని వివరించారు. ర్యాలీలు ఊరేగింపులు నిర్ణయిత సమయాల్లో మాత్రమే నిర్వహించాలని తెలిపారు రెండు మతాల ఉత్సవాలు ఒకేసారి జరుగుతున్న సందర్భంలో పరస్పర సహనంతో వ్యవహరించాలని సూచించారు.పండగల సమయంలో యువకులు సంయమానం పాటించాలని, పెద్దలు యువకులకు దిశ నిర్దేశం చేస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. సోషల్ మీడియాలో అపార్థాలు కలిగించే పోస్టులు పెట్టరాదని తెలిపారు. ప్రజలందరూ చట్టాలు, నియమాలను పాటించి ఉత్సవాలను ఆహ్లాదంగా శాంతియుతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీధర్, విద్యుత్, మున్సిపల్ అధికారులు, వివిధ మండల అధికారులు, హిందూ ముస్లిం మత పెద్దలు,ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి.

జిల్లా కలెక్టర్



**నిర్మల్ ఆగస్టు23( సమయం న్యూస్).:** జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో 100 అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్బంగా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేడే మొదటి శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం

**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 23,(సమయం న్యూస్) :**సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో జూనియర్ సివిల్ జడ్జి/మొదటి శ్రేణి జ్యుడీషియల్% మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభం ఆదివారం జరుగుతుందని బార్ కౌన్సిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి తెలిపారు. హై కోర్ట్ న్యాయమూర్తులు, జిల్లా కోర్టు న్యాయమూర్తులచే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. జిన్నారం మాజీ రవీందర్ గౌడ్ ప్రారంభోత్సవ సన్నాహకాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిన్నారం హత్నూర గుమ్మడిదల మండల పరిసరాలు జరిగే న్యాయపరమైన అవసరాలకు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు అందుబాటులోకి రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.

## పర్యావరణాన్నీ పరిరక్షిద్దాం మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం

• జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా కలెక్టర్



**మెదక్ ఆగస్టు23( సమయం న్యూస్).:**శనివారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో కాలుష్య నియంత్రణ మండలి, కేంద్ర కార్యాలయం వారు రూపొందించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కాకుండా చూడాలని, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూల మరియు సహజ రంగులు ఉపయోగించి తయారు చేసిన మట్టి విగ్రహాలని పూజించాలి అన్నారు. మట్టి గణపతే మహాగణపతి అని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించుట కొరకు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, R.C. పురం - పర్యావరణ ఇంజనీర్ శ్రీ కుమార్ పాఠక, శ్రీ టి. రవీందర్, పర్యావరణ శాస్త్రవేత్త, మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు.జిల్లా కలెక్టర్



**నిర్మల్ ఆగస్టు23( సమయం న్యూస్).:** నిర్మల్ గ్రామీణ మండలం అనంతపేట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాది ఖాన్ నిర్మాణ పనులకు భూమి పూజ



**కొడంగల్, ఆగస్టు 23(సమయం న్యూస్) :**కోడంగల్ పట్టణంలో (ఉర్దూఘర్) షాది ఖాన్ నిర్మాణ పనులకు ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.బి గుల్షన్ భూమి పూజ చేశారు. షాది ఖానా నిర్మాణం నిమిత్తం రెండున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుమల తిరుపతి రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గ మైనారిటీలను దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం నిమిత్తం షాదీఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షదాయకమన్నారు. నియోజకవర్గ ముస్లింలు ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటారని తెలిపారు. ఇక ముందు కూడా మైనార్టీల సంక్షేమం కోసం ఇదే విధంగా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ వేడుకలు

- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయేందిర బోయి
- ప్రశాంతంగా,శాంతి యుతంగా వేడుకల నిర్వహణకు గణేష్ ఉత్సవ సమితి, నిర్వాహకులు, సహకరించాలి
- మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు పోలీస్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి
- మండపాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు హితవు
- ఎస్.పి డి.జానకి




**మహబూబ్ నగర్,ఆగస్టు23( సమయం న్యూస్).:** :శాంతియుత,ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్థి,నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. వినాయక చతుర్థి,గణేష్ నిమజ్జనం,మిలాద్-ఉన్-నబీవేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని(కలెక్టరేట్) కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.. కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి అధికారులకు కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదు-పాయాల గురించి గణేష్ ఉత్సవ కమిటీ, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు. కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్ర నిర్వహించే వంటి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో సహృద్భావ వాతావరణంలో ఈ వేడుకలు జరుగుతాయని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని ప్రదర్శిస్తూ మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని, జిల్లా ప్రతిష్టను పెంపొందించాలని అన్నారు. ఈ నెల 27 న వినాయక చతుర్థి,సెప్టెంబర్ 5 న నిమజ్జన వేడుకలు,నెలవంక ను అనుసరించి సెప్టెంబరు 5 లేదా 6 వ తేదీన నిర్వహించే మిలాద్-ఉన్-నబీ వేడుక వెంటవెంటనే వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేడుకల నిర్వహణ సజావుగా జరిగేలా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,ఆర్.డి.ఓ,డి.ఎస్.పి లతో కూడిన అధికారుల కమిటీ పర్యవేక్షణ చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం చేయు ప్రాంతాల వద్ద రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు విధులు నిర్వహించి నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పంచాయతీ లు,నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు.. ఆర్%బి అధికారులు క్రేన్ ఏర్పాటు చేయాలని సూచించారు మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తడి,పొడి చెత్త సేకరణకు డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ప్రథమ చికిత్స,అంబులెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

నిమజ్జనం రోజున గణేష్ విగ్రహాలు రవాణా కొరకు నిమజ్జన ప్రాంతాలకు వాహనాలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ అధికారిని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాప్ లు మూసివేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ,మున్సిపల్ అధికారులు త్రాగు నీరు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అగ్ని ప్రమాదం సంఘటనలు జరిగితే ముందు జాగ్రత్యగాఅగ్నిమాపక వాహనం తో సిద్ధంగా ఉండాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల వద్ద మత్స్య శాఖ గజ ఈత గాళ్ళ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్ https://police portal. tspolice.gov.in/index.htmలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ తరపున తగిన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మండపాల వద్ద నిర్వాహకులు సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరు కూడా విద్యుదాఘాతం బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. మంటపాల వివరాలను ట్రాన్స్ కో అధికారులకు తెలియజేసి, ఆ శాఖ సిబ్బంది ద్వారానే పవర్ వైర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు, ఏర్పాటు చేసుకోవాలని హితవు పలికారు. షార్ట్ సర్క్యూట్ వంటి వాటిని నిరోధించే ఉపకరణాలను ఎం .సి.పి ని అమర్చుకోవాలని హితవు పలికారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా వినాయక మంటపాలు ప్రతిష్ఠించాలని సూచించారు. భారీ శబ్దాల వల్ల చిన్నారులు, వృద్దులు ఇబ్బ ందులకు గురయ్యే అవకాశం ఉన్నందున మంటపాల వద్ద డీ.జే సౌండ్లను వినియోగించవద్దని తెలిపారు. మండపాల వద్ద భక్తి పాటలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. . ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సూచించారు.

సహృద్భావ వాతావరణంలో పరస్పర సహకారంతో శోభాయమానంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని, వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అన్నారు . కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి మట్టి విగ్రహాల వాడకంపై రూపొందించిన గోడ ప్రతిని కలెక్టర్, ఎస్పీ ఆవిష్కరించారుసమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,అదనపు ఎస్.పి.రత్నం, డి.పి.ఓ.పార్థ సారథి,ఆర్.డి.ఓ నవీన్,డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శంకరాచారి వి హెచ్.పి అధ్యక్షులు మధ్య యాదిరెడ్డి,ఏం. ఐ.ఎం.అధ్యక్షులు ఎం. ఏ. హాది,మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు



**రాయపోల్,ఆగస్టు23:** రైతుల సంక్షేమార్థం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లను అందజేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ పంట దిగుబడులు పెంచుకోవడమే కాకుండా శ్రమా ఖర్చులు తగ్గించుకునేందుకు యంత్రాల వాడకం ఎంతో మేలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 50శాతం,ఇతరులకు శాతం సబ్సిడీ పై 5 రోటావేటర్లు,5పవర్ నాక్ తైవాన్ స్ప్రేయర్లు,1పవర్ విడర్ లు వంటి పరికరాలను సబ్సిడీపై పొందే అవకాశం ఉందన్నారు. అర్హులైన రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్ సి తో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## పిల్లలో సామాజిక చైతన్యం లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే

- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ




**ఖమ్మం, ఆగస్టు 23 : ( సమయం న్యూస్ )** పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా బ్యాగ్ లెస్ డే నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను శనివారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలకు సామాజిక చైతన్యం కలిగించేలా వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. మోమినాన్ ప్రభుత్వ పాఠశాలలో ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించేలా మాక్ పోలింగ్ నిర్వహించడాన్ని అభినందించారు. ప్రతి నెలా 4వ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ నిర్వహించడం జరుగుతుందని, పిల్లలు పుస్తకాలు లేకుండా పాఠశాలకు వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అదనపు కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళల అభివృద్ధికి విశేష కృషి

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 23 :** (సమయం న్యూస్)స్వశక్తితో చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకొని , ఉపాధి పొందుతున్న గిరిజన మహిళలకు ఐటీడీఏ ఐటీసీ ద్వారా చేయూత అందించి వారి పరిశ్రమలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. శనివారం చర్ల మండలం సున్నం గుంపు గ్రామంలోని ముత్యాలమ్మ జాయింట్ లియబిలిటి గిరిజన మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల తినుబండారాల పదార్థాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవులలో దొరికే అటవీ ఉత్పత్తులను సేకరించి నిత్యవసరాలకు వాడుకొనడమే కాక సహజంగా దొరికే ఇప్ప పూవుతో మంచి ఆరోగ్యానికి సంబంధించిన ఆహార పదార్థాలు తయారు చేసి వాటిని అమ్మకాలు జరుపుకొని జీవనోపాధి పొందుతున్నరని ఇప్పపువ్వుతో మంచి సహజ గుణాలు కలిగిన డ్రై ఫ్రూట్స్ మిక్స్ చేసి ఇప్పపువ్వు లడ్డులు బర్ఫీ చాక్లెట్లు ఔషధ గుణాలు కలిగిన వనమూలికలతో వివిధ రకాల కారంపొడి పచ్చళ్ళు తయారుచేసి అమ్మకాలు జరుపుకుంటున్నారని అన్నారు. వీరు తయారు చేసే ప్రతి తినుబండారాలు నాణ్యతగా ఉంటూ పిల్లలకు పెద్దలకు వారి అభిరుచికి తగ్గట్లు మంచి రుచికరంగా తయారు చేస్తున్నారని ఈ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వశక్తితో తయారు చేసుకొని జీవనోపాధి కల్పించుకుంటున్నారని అన్నారు. ఈ మహిళలు తయారు చేస్తున్న ఆహార పదార్థాల ప్రొడక్ట్స్ బ్రాండింగ్ ప్యాకింగ్ విషయంలో మహిళలకు చేయూత అందించడానికి ఐటిడిఏ ఐటిసి ద్వారా సపోర్ట్ చేయడానికి ఒక నాలుగు సంఘాలను గుర్తించామని వారు తయారు చేసే వస్తువులను పరిశీలించిన తర్వాత వారి చిన్న తరహా పరిశ్రమలను మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం కల్పించడానికి ప్రణాళికల రూపొందిస్తున్నామని అన్నారు. గ్రామాలలో నివసించే కుటుంబాలు చిన్నారుల తల్లిదండ్రులు వీరు తయారు చేసే ప్రతి వస్తువు ఆరోగ్యానికి నాణ్యతగా రుచికి తగ్గట్లు ఉన్నందున అందరూ కొనుగోలు చేసి ఈ పరిశ్రమలను అభివృద్ధి బాటలో తీసుకెళ్లడానికి మీ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిసి మేనేజర్ చంగల్ రావు, ప్యాకింగ్ డిజైనింగ్ కోఆర్డినేటర్ బేగ్, మహిళా సభ్యులు సమ్మక్క, మునెమ్మ, శ్రీదేవి, రమాదేవి, శిరీష, ఈశ్వరి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం నుండే భావి ఛాంపియన్లను గుర్తించాలి

**పసిప్రాయం నుండే క్రీడా ఆసక్తి కలిగించాలి**

**లిజాతీయ క్రీడా ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరిలి**

**నేటి నుంచి తొమ్మిది రోజులపాటు జాతీయ క్రీడా దినోత్సవాలు**



**హైదరాబాద్, ఆగస్టు 23 :** పసిప్రాయం నుండే పిల్లల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖమంత్రి వాటికి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో శనివారం నుంచి తొమ్మిది రోజులపాటు జరిగే జాతీయ క్రీడ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండే విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి కలిగించడం వారిని మైదానాల వైపు ప్రోత్సహించడం కుటుంబాలకు మాత్రమే కాకుండా దేశానికి సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అన్నారు. మొక్కై వంగనిది మానై వంగదు అనే సామెత మాదిరిగా పసిప్రాయం నుండే క్రీడల్లో పట్ల శిక్షణ పొందిన విద్యార్థులు క్రీడల్లో విజయాలు సాధించడమే కాకుండా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దబడతారని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో దేశంలో ఏ రాష్ట్రము నిర్వహించనంత ఘనంగా జాతీయ క్రీడ ఉత్సవాలను నిర్వహించబోతున్నామని, జాతీయ క్రీడా దినోత్సవం అని ఒక్క రోజుకే పరిమితం చేయకుండా తొమ్మిది రోజుల పాటు వివిధ వర్గాలను క్రీడల్లో భాగస్వామ్యం చేసే విధంగా అన్ని వయసుల వారికి వర్గాల వారికి వినూత్న కార్యక్రమాలు రూపొందించామని ఆయన అన్నారు. కేవలం హైదరాబాద్ నగరానికే కాకుండా జిల్లా కేంద్రాల్లో వివిధ విద్యాసంస్థల్లో ఈ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి రవీందర్ అనిత పి ఆర్ ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ మధు ఫ్యూచర్ ఒలంపియన్ నిర్వాహకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శుభ్‌మన్ గిల్‌కు వైరల్ ఫీవర్

## దులీప్ ట్రోఫీకి దూరం... ఆసియా కప్‌కు కూడా డౌటే..?



2025 ఆసియా కప్ ముంగిట టీమ్ఇండియా అభిమానులకు ఆందోళన కలిగించే వార్త. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో దుమ్ముదులిపిన యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. దీంతో గిల్ ఐదు రోజుల్లో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీకి దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడ్డాడట. ప్రస్తుతం అతడు ఛండీగఢ్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అతడి బ్లడ్ శాంపిల్స్ టెస్టు కోసం పంపారట. రిపోర్ట్ కూడా ఇప్పటికే బీసీసీఐ వద్దకు చేరినట్లు సమాచారం. దీంతో అతడికి దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఈ టోర్నీలో గిల్ నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్?గా వ్యవహరించాల్సి ఉంది. అయితే గిల్ గైర్హాజరీ వల్ల ఇప్పుడు జట్టును వైస్ కెప్టెన్?గా ఉన్న అంకిత్ కుమార్ సారథిగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. అలాగే గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా జట్టులో ఆడనున్నాడు.మరోవైపు, ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే టీమ్ఇండి యా జట్టును ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెం బర్ 09న టోర్నీ ప్రారంభం కానుంది. ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ కాగా, గిల్‌ను సెలక్షన్ టీమ్ వైస్ కెప్టెన్‌గా నియమించింది. ఈ టోర్నీ కోసం టీమ్ఇండియా వచ్చే నెల తొలి వారంలోనే దుబాయ్?కు వెళ్లనుంది. అక్కడ 5న తేదీన తొలి ట్రైనింగ్ సెషన్ జరగ నుంది. అప్పటిలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి సమస్య లేకుండా ట్రైనింగ్?లో పాల్గొంటాడు. అయితే ప్రస్తుతం దులీప్ ట్రోఫీ ఆడడం లేదు. ఆసియా కప్?కు ఇంకో రెండు వారాల సమయం ఉంది. గిల్ ప్రస్తుతం వైరల్ ఫీవరే కాబట్టి, ఈ గ్యాప్‌లో కోలుకునే ఛాన్స్ ఉంది. అందుకే ఆసియా కప్‌కు గిల్ దూరం అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఏం జరుగుతుందో చూడాలి మరి!గిల్‌తోపాటు మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు కూడా దులిప్ ట్రోఫీ నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది. పేస్ బౌలర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా ఈ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. దీంతో ఈ ఇద్దరూ దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్?లకు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్లిపోతారు.

**ఆసియా కప్‌కు భారత్ జట్టు**

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి , కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్

# ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఇష్టపడ్డా

**భారత క్రికెటర్ రింకు సింగ్**




భారత క్రికెటర్ రింకు సింగ్ ఇటీవల లోక్‌సభ ఎంపీ ప్రియా సరోజ్‌తో ఎంగేజ్మెంట్ చేసుకున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వీళ్ల పెళ్లి ఉండనుంది. అయితే రింకునేమో మైదానంలో సిక్స్‌లు బాదుతూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. మరోవైపు అతడి కాబోయే భార్య ప్రియా ప్రజల కోసం రాజకీయల్లోకి వచ్చి ఎంపీ అయ్యింది. 2022 ఐపీఎల్‌లో మ్యాచ్ సందర్భంగా ప్రియను తొలిసారి చూసినట్లు రింకూ తెలిపారు. మ్యాచ్ కోసం ప్రియ ముంబయికి వచ్చినప్పుడు ఓ ఫ్యాన్ పేజ్‌లో ప్రియా సరోజ్ ఫొటో చూసి ఆమెను ఇష్టపడినట్లు తెలిపాడు. అలా తనకు ఆమెపై ప్రేమ మొదలైందని వెల్లడించాడు. చూడగానే ఆమెనే తనకు సరైన భాగస్వామి అనిపించిందని, కానీ ఆ విషయం చెప్పడానికి ధైర్యం సరిపోలేదని అన్నాడు. కొన్ని రోజుల తర్వాత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఫొటోలను ప్రియ లైక్ చేసినట్లు గుర్తించాడట. అప్పుడు ప్రియకు మెసేజ్ చేసినట్లు చెప్పాడు.ఇక అప్పటి నుంచి ఆమెతో రోజూ మాట్లాడేవాడని అన్నాడు. ఇరువురు ఫోన్లో ప్రతిరోజు మాట్లాడుకునేవాళ్లట. అలా కొంత కాలం తర్వాత పెళ్లి చేసుకోవాలనే ఆలోచనకు వచ్చినట్లు పేర్కొన్నాడు. అనంతరం ప్రియ ఎంపీ అయ్యారు. ఆమె ఎంపీ అయ్యాక కూడా తమ మధ్య ఉన్న ప్రేమలో మాత్రం మార్పు రాలేదని రింకూ తెలిపాడు.అయితే ఎంపీగా ఆమె ఎప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం పని చేయడం, పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం, మరోవైపు తాను కూడా వరుస క్రికెట్ మ్యాచ్?లతో బిజీగా ఉండడం వల్ల ఇద్దరికీ సరదాగా మాట్లాడుకోడానికి సమయం దొరికేది కాదని అన్నాడు. అందుకే రాత్రి వేళల్లోనే కాసేపు మాట్లాడుకుంటామని పేర్కొన్నాడు. అలాగే కెరీర్ పరంగా అవసరమైన సమయంలో సలహాలు, సూచనలు ఇచ్చిపుచ్చుకుంటామని రింకూ అన్నాడు.జూన్ 08న లఖ్‌నవూ సెంట్రమ్ హోటల్‌లో రింకూ– ప్రియా సరోజ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు మాజీ క్రికెటర్లు ప్రవీణ్ కుమార్, పీయూష్ చావ్లా, ఉత్తరప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్ ఆర్యన్ జుయల్ హాజరయ్యారు. అలాగే పలువురు రాజకీయ నేతలు కూడా వచ్చారు. అయితే ఈ వేడుకకు బాలీవుడ్ స్టార్ హీరో, కోల్?కతా నైట్ రైడర్స్ జట్టు ఓనర్ షారుక్ ఖాన్?ను కూడా రింకూ ఆహ్వానించాడు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా షారుక్ ఎంగేజ్?మెంట్ ఈవెంట్?కు రాలేకపోయారని రింకూ వెల్లడించాడు. ప్రియా సరోజ్ ఉత్తర్?ప్రదేశ్? మచ్లీషహర్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆమె తండ్రికి సుదీర్ఘమైన రాజకీయ నేపథ్యం ఉంది. పలుమార్లు ఎమ్మెల్యే, ఎంపీగా సేవలు అందించారు. 2022లో ఆమె తండ్రి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ప్రియా ప్రచారంలో చురుగ్గా పాల్గొని అందరి దృష్టిలోకి వచ్చారు.

# ప్రపంచ క్రికెట్‌లోనే అత్యంత దురదృష్టవంతుడిగా ఉమర్ అక్మల్ రికార్డ్

ప్రపంచంలో 24 గంటల్లో 3 సార్లు ఔట్ అయిన దురదృష్టవంతుడైన బ్యాటర్ ఒకరున్నారు. ఇది ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ఆశ్చర్యకరమైన రికార్డు. క్రికెట్‌లో ఒక బ్యాట్స్‌మన్ అదృష్టం చాలా దారుణంగా ఉండటం వల్ల 24 గంటల్లో 3 సార్లు ఔట్ కావడం జరిగిపోయింది. పాకిస్తాన్ బ్యాటర్ ఉమర్ అక్మల్ 30 నవంబర్ 2015, 1 డిసెంబర్ 2015 మధ్య 24 గంటల్లోనే ఈ ఆశ్చర్యకరమైన రికార్డును సృష్టించాడు. ఉమర్ అక్మల్ 24 గంటల్లో 3 సార్లు ఔట్ అయ్యాడు. ఉమర్ అక్మల్ ఈ రికార్డు గురించి చాలా తక్కువ మందికి తెలుసు. 2015 నవంబర్ 30న ఇంగ్లాండ్‌తో జరిగిన షార్జా టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఉమర్ అక్మల్ 4 పరుగులు చేసిన తర్వాత ఔట్ అయ్యాడు. ఈ సమయంలో ఉమర్ అక్మల్ 9 బంతులు ఎదుర్కొని 4 పరుగులు చేశాడు. క్రిస్ జోర్డాన్ చేతిలో ఇంగ్లాండ్ ఆఫ్ స్పిన్నర్ మోయిన్ అలీ చేతిలో ఉమర్ అక్మల్ క్యాచ్ అవుట్ అయ్యాడు. పాకిస్తాన్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ టై అయింది. ఆ తర్వాత సూపర్ ఓవర్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఉమర్ అక్మల్ అదృష్టం చాలా దారుణంగా ఉండటంతో ఈ మ్యాచ్‌లో కూడా అతను సూపర్ ఓవర్‌లో ఔట్ అయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో సూపర్ ఓవర్‌లో ఉమర్ అక్మల్ 1 పరుగు తర్వాత ఔట్ అయ్యాడు. ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ క్రిస్ జోర్డాన్ సూపర్ ఓవర్‌లో ఉమర్ అక్మల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. పాకిస్తాన్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరితమైన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌తో జరిగిన ఈ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ జరిగిన 24 గంటల్లోనే, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ 2025లో చిట్టగాంగ్ వైకింగ్స్ జట్టు తరపున ఉమర్ అక్మల్ బ్యాటింగ్‌కు దిగాడు.బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ 2025లో చిట్టగాంగ్ వైకింగ్స్ వర్సెస్ రంగ్‌పూర్ రైడర్స్ మధ్య జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో ఉమర్ అక్మల్ చరిత్రలో చెత్త రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో కూడా ఉమర్ అక్మల్ 1 పరుగు చేసి ఔటయ్యాడు. బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ ఉమర్ అక్మల్‌ను ఔట్ చేశాడు. షకీబ్ అల్ హసన్ ఉమర్ అక్మల్‌ను వికెట్ కీపర్ మహ్మద్ మిథున్ క్యాచ్ అవుట్ చేశాడు. ఈ విధంగా, ఉమర్ అక్మల్ 24 గంటల్లో 24 సార్లు అవుట్ అయిన ప్రపంచంలోనే మొదటి బ్యాట్స్‌మన్ అయ్యాడు.

# ప్రాక్టీస్ ప్రారంభించిన విరాట్ కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ ప్రారంభించాడు. టీ20, టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే భారత జట్టు తరఫున వన్డేల్లో పునరాగమనం చేసేందుకు కోహ్లీ కసరత్తు చేస్తున్నాడు. ఆస్ట్రేలియాతో మూడువన్డేల సిరీస్‌తో కోహ్లీ రీఎంట్రీ ఇవ్వనున్నాడు. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా వేదికగా ఈ సిరీస్ జరగనుంది. ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత ఆటకు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ.. మళ్లీ ఆటపై పట్టు పెంచుకునేందుకు ముందుగానే సన్నాహకాలు ప్రారంభించాడు. లార్డ్స్ వేదికగా ఇండోర్ నెట్స్‌లో రెండు గంటలపాటు బ్యాటింగ్ సాధన చేశాడు. స్పిన్, ఫాస్ట్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ కూడా వన్డేల్లోనే కొనసాగుతున్నాడు. 2027 వన్డే ప్రపంచకప్ వరకు వీరిద్దరూ టీమ్‌లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే దీనిపై ప్రస్తుతానికి అనిశ్చితి నెలకొంది. వారి వయసు రీత్యా వన్డే ప్రపంచకప్ ఆడటం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటిస్తారనే ప్రచారం కూడా మొదలైంది. అయితే ఈ వాదనను తాజాగా బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా ఖండించాడు. ఓ ఇంటర్వ్యూలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఇంకా వన్డే క్రికెట్ ఆడుతున్నారని, కాబట్టి వారి వీడ్కోలు గురించి ఇప్పుడే ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు. "వారు ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదు కదా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ వన్డేలు ఆడుతున్నారు. వారు రిటైర్ కానప్పుడు మీరు వారి వీడ్కోలు గురించి ఎందుకు చింతిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ఇద్దరు ఆటగాళ్లు చాలా ఫిట్‌గా ఉన్నారని, మంచిగా రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు

**మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్ తొలగింపు**

ఆసియా కప్ 2025 టోర్నీకి ముందు భారత సపోర్ట్ స్టాఫ్‌పై వేటు పడింది. గత 15 ఏళ్లుగా జట్టుకు సేవలు అందిస్తున్న మసాజ్ థెరపిస్ట్ రాజీవ్ కుమార్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) తప్పించింది. ఈ నిర్ణయం వెనుక గౌతం గంభీర్ ఉన్నాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోనూ రాజీవ్ కుమార్ తన సేవలను జట్టుకు అందించాడు. అయితే ఈ నిర్ణయంపై బీసీసీఐ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. 'రాజీవ్‌కుమార్ కాంట్రాక్ట్‌ను పొడగించకూడదని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే టీమ్‌మేనేజ్‌మెంట్ రికమెండ్ చేసిన ఓ మసాజర్‌ను బోర్డు నియమించింది.'అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. జట్టుతో పాటు ఎక్కువ కాలం పాటు కొనసాగిన సహాయక సిబ్బందితో ఆశించిన ఫలితాలు రావని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు గంభీర్ తనకు నచ్చిన మసాజర్‌ను జట్టులోకి తీసుకురావడానికి రాజీవ్‌ను తప్పించాడనే వాదన వినిపిస్తోంది. రాజీవ్‌కుమార్‌కు జట్టుతో మంచి అనుబంధం ఉంది. పేసర్లకు చాలా మద్దతుగా నిలిచాడని చెబుతారు. ఆటగాళ్లతో స్నేహపూర్వకంగా ఉంటాడని.. గతంలో షమీ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.గతంలో అరుణ్ కనడే అనే మసాజ్ థెరపిస్ట్‌ను కూడా బీసీసీఐ పక్కన పెట్టింది. ఇక ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌ను కూడా వెళ్లిపోవాలని సూచించినా మళ్లీ యూటర్న్ తీసుకొని అతనికి మరోసారి అవకాశం కల్పించారు.

**ప్రస్తుత భారత కోచింగ్, సపోర్ట్ స్టాఫ్**

గౌతం గంభీర్(హెడ్ కోచ్), రియాన్ టెన్ డస్కటే(అసిస్టెంట్ కోచ్), సితాన్షు కోటక్(బ్యాటింగ్ కోచ్), మోర్నీ మోర్కెల్(బౌలింగ్ కోచ్), ఆడ్రియన్ లె రౌక్స్(స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్), దిలీప్(ఫీల్డింగ్ కోచ్), రాఘవేంద్ర ద్వివేది(త్రో డౌన్ స్పెషలిస్ట్), ఉపాధ్యాయ(లాజిస్టిక్స్ మేనేజర్), హరి(వీడియో ఎనలిస్ట్)



# కాంతారా ప్రీక్వెల్ ద్వారా వందకోట్లపై దృష్టి

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷-జగ్రెట్ చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.




# కింగ్డమ్ నుంచి అన్నా... పాట విడుదల

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.

# రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

## నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం... నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్



బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.



# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం

## తండ్రి కమల్ గురించి శృతిహాసన్

సెలబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండ్‌డ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే - కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టస్టైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టె-క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు- స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.



# ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా

## తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు-న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు-డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

## కాంగ్రెస్ పార్టీ గౌడ్స్ కు ఇచ్చిన అన్ని

# హామీలను తక్షణమే అమలు చేయాలి

**హైదరాబాద్, ఆగస్టు 23 (సమయం న్యూస్) :** 93 జీవో ను సవరించి 25% కల్లుగీత సొసైటీలకివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుతో జనగామ జిల్లాకు పేరుపెట్టాలని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ ,కల్లుగీత మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, వివిధ గౌడ, కల్లుగీత సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సమావేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%చెట్లపై నుండి పడి మ-రణించిన, శాశ్వత వికలాంగులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలి, ఇప్పటికే పెండింగ్ లో ఉన్న రూ 13.5 కోట్లను వెంటనే విడుదల చేయాలి. ఈనెల 14న ప్రభుత్వం మద్యం పాలసీ 93 జీవోను విడుదల చేసింది, తక్షణమే జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ జీవోను 14న విడుదల చేయకుండా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిలో సిఎం కు నిరసన సెగ తగలకుండా 20న జీవోను విడుదల చేశారన్నారు. కల్లుగీత సొసైటీలకు వైన్స్, బార్ల కేటాయింపులో 25 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో 50% సబ్సిడీతో అమలు చేస్తున్నారు%ౌ%తెలంగాణ లో 25 శాతం వైన్స్ లో టెండర్, రెంటల్ 50% సబ్సిడీ తో ఇవ్వాలి. మూతపడిన కల్లు దుకాణాలను వెంటనే తెరవాలి. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలి. ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాలను పెంచాలి.

**ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్ కార్యాచరణ.**

సోమవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. ఈనెల 30న నందనం లోని నీరా ప్రాజెక్టు సందర్శన%ౌ%సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మస్థలం కు 200 కార్లతో ర్యాలీ. సెప్టెంబర్ రెండో వారంలో ఎక్సైజ్ కమిషనరేట్ ముట్టడి. సెప్టెంబర్ చివరి వారం ఇందిరాపార్క్ పార్క్ వద్ద "గౌడ మహాధర్నా ". అన్ని జిల్లాల పర్యటన. లక్షలాది మందితో "గౌడ ఆత్మగౌరవ సభ"ను ఏర్పాటు చేయాలని కార్యక్రమాన్ని రూపొందించు కోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్, బీసీ సంఘాల నాయకులు ఎస్. దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, జీబిఎన్ చీకటి ప్రభాకర్ గౌడ్, మునుగోడు మాజీ ఎంపీపీ రాజు గౌడ్ , రెస్టారెంట్ అండ్ బార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ గౌడ్, గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, ముత్యం ముఖేష్ గౌడ్, గజ్జె శ్రీనివాస్ గౌడ్, బబ్బూరి భిక్షపతి గౌడ్ , నిర్మల నీలకంఠం గౌడ్,బుర్ర భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## ఆల్ ఇండియా స్పియర్స్ కాన్ఫరెన్స్ పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్.




**హైదరాబాద్ ఆగస్టు23( సమయం న్యూస్). :** ఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనడానికి ఈరోజు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు. 1925 లో భారతదేశ సెంట్రల్ లేజిస్లేటివ్ అసెంబ్లీకి స్పీకర్ గా ఎన్నికైన మొదటి భారతీయుడు కీ.శే విఠల్ బాయి పటేల్ గారు బాధ్యతలు స్వీకరించిన వందేళ్ల సందర్భాన్ని పురస్కరించుకుని ఆగస్టు 24, 25 తేదిలలో జరుగుతున్న ఈ ప్రత్యేక సమావేశంలో పాల్గొనడానికి తెలంగాణ శాసనసభ, శాసనపరిషత్ బృందం ఢిల్లీ వెళ్ళింది. శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు కంటి శస్త్రచికిత్స జరిగినందువల్ల ఈ సమావేశాలకు హాజరు కావడం లేదు.

చిత్రంలో ఇదే సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు గారు

## రేపటి నుంచి రెండు రోజుల పాటు ఆల్ ఇండియా స్పీకర్స్ కాన్ఫరెన్స్..

### ఆది సోమవారాల్లో ఢిల్లీ అసెంబ్లీ భవనంలో జరగనున్న కాన్ఫరెన్స్..

**న్యూ ఢిల్లీ ఆగస్టు23( సమయం న్యూస్).:** రెండు రోజుల సదస్సును ప్రారంభించనున్న కేంద్ర హెూం మంత్రి అమిత్ షా..సోమవారం ముగింపు కార్యక్రమానికి హాజరు కానున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా..కాన్ఫరెన్స్ కు హాజరు కానున్న 32 మంది స్పీకర్లు, పలువురు డిప్యూటీ స్పీకర్లు, కౌన్సిల్ చైర్మన్ లు డిప్యూటీ చైర్మన్ లు..ఈరోజు ఢిల్లీకి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి ఆధ్వర్యంలోని తెలంగాణ శాసనమండలి బృందం. బృందంలో శాసన పరిషత్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ గారు, లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, అధికారులు.

# చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఈ యాత్ర..

- ప్రజల కోసం పనిచేస్తున్న ప్రజా జనహిత పాదయాత్రలో
- అందరూ భాగస్వాములు కావాలి
- ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో
- మంత్రులు లక్ష్మణ్,సీతక్క, ఎమ్మెల్యే లు.

**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** ఆగస్ట్ 25,26 తేదీలలో టీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు చేపట్టిన జనహిత పాదయాత్ర వర్ధన్నపేట నియోజకవర్గంలో చేపట్టిన క్రమంలో ఈ రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పార్టీ వ్యవహారాల ఇంచార్జ్,రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ,వికలాంగులు, సీనియర్ సిటిజన్లు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ గారు,రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ,పంచాయత్రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క)గారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,లక్ష్మణ్ నాయక్,పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్యేలు శ్రీ కే ఆర్ నాగరాజు,రాజ్ ఠాకూర్,శ్రీమతి యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ,నమిండ్ల శ్రీనివాస్,ధర్మారావు,పీసీసీ ప్రధాన కార్యదర్శి %జుఎ% శ్రీనివాస్,బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,దుద్దిళ్ల శ్రీను బాబు,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ ,పైడకుల అశోక్,మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సమావేశ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ%రాహుల్ గాంధీ గారు ఆలోచన మేరకు నిర్వహిస్తున్న ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో కి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు అందరికీ వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. వర్ధన్నపేట శాసన సభ్యులు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని మంత్రి అన్నారు.

**వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని జనహిత పాదయాత్ర వివరాలు:**

తేదీ : 25.08.2025 రోజున సాయంత్రం 04.00 గంటలకు,

వర్ధన్నపేట మండలం, ఇల్లంద మార్కెట్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు తేదీ : 26.08.2025 రోజున ఉదయం 06.30 గంటలకు, వర్ధన్నపేట టౌన్ ఫిరంగిగడ్డ ప్రభుత్వ పాఠశాలలో శ్రమదాన కార్యక్రమం...

ఉదయం 10:00 గం. లకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్నారు....

ఉదయం 11.30 గంటలకు,

వర్ధన్నపేట టౌన్ శివారు లోని లక్ష్మి గార్డెన్స్ నందు జిల్లా కార్యకర్తల సమావేశం...ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్రని విజయవంతం చేసేలా సన్నద్ధం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. గడిచిన 20 నెలల్లో భారతదేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సవివరంగా ఈ యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ గారు చేపడుతున్న కార్యక్రమాలు,ఆలోచన విధానాలను ప్రజల వివరించే దిశగా సాగాలని ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు పాదయాత్ర దోహదపడుతుందని వివరించారు.

కాంగ్రెస్ అధికారంలో వచ్చాక అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఇకపై అభివృద్ధి తో పాటు పార్టీ బలోపేతం,కార్యకర్తలు అభివృద్ధి,పదవులు విషయంలో మరింత చురుకుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరుశాతం విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తంచేశారు. వరంగల్ జిల్లా భద్రఖాళి అమ్మవారి ఆశీస్సులతో ఉమ్మడి జిల్లా నేతలు ఐకమత్యంతో సమన్వయంగా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు నిన్న సాయంత్రం పరమపదించిన వామపక్ష సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి గారికి మౌనం వహిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



